epaper : tmedia.net.in

GSTIN-NO:36FDKPS1308P1ZX , Regd. No. 100/20

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

MEDIA

మెయిన్ : సోమవారం - సెప్టెంబర్ 04- 2023 - పేజీలు : 5

## ఆస్పత్రిలో చేరిన సోనియాగాంధీ



**టీ మీడియా, సెప్టెంబర్ 3,న్యూఢిల్లీ :** కాంగ్రెస్ చైర్‌పర్సన్ సోనియాగాంధీ అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారు. తేలికపాటి జ్వరం లక్షణాలతో ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రిలో చేరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని, ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి స్థిమితంగా ఉన్నట్లు వెల్లడించాయి. ఈ ఏడాదిలో ఆమె ఆస్పత్రిలో చేరడం ఇది మూడోసారి. గతంలో రెండు సార్లు ఆస్పత్రిలో చేరారు. వైరల్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ చికిత్స కోసం జనవరి 12న సర్ గంగారామ్ ఆస్పత్రిలో చేరారు. ఐదు రోజుల పాటు చికిత్స తీసుకుని జనవరి 17న డిశ్చార్జ్ అయ్యారు. మార్చి 2న కూడా జ్వరంతో ఇదే ఆస్పత్రిలో చేరారు.రెండు రోజుల క్రితం ముంబయిలో జరిగిన ప్రతిపక్షాల కూటమి ఇండియా సమావేశానికి సోనియా గాంధీ హాజరయ్యారు. కాంగ్రెస్ ఎంపితో కలిసి ఆమె సమావేశాల్లో పాల్గన్నారు.

# జి 20ని హైజాక్ చేయాలనుకుంటున్నారు!

## - రష్యా రాయబారి విమర్శ

**టీ మీడియా, సెప్టెంబర్ 3,న్యూఢిల్లీ :** త్వరలో భారత్‌లో జరగబోయే జి 20 సదస్సును హైజాక్ చేయడానికి కొన్ని దేశాలు ప్రయత్నిస్తున్నాయని రష్యా విమర్శించింది. అంతర్జాతీయ ఆర్థిక, ద్రవ్యపరమైన అంశాలపై దృష్టి కేంద్రీకరించడానికి బదులుగా ఉక్రెయిన్ సంక్షోభానికి సంబంధించిన ఎజెండాను అమలు చేయడానికి కొన్ని దేశాలు రాబోయే జి 20 సదస్సును ఉపయోగించుకుంటాయని రష్యా భావిస్తోంది. వచ్చే వారం ఇక్కడ జరగనున్న సదస్సు నేపథ్యంలో న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రష్యా రాయబారి డెన్నిస్ అలిపొవ్ మాట్లాడుతూ, "దురదృష్టవశాత్తూ, జి 20కి అధ్యక్షురాలిగా వున్న భారత్ కొన్ని దేశాల నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. వారు జి 20 ఎజెండాను హైజాక్ చేస్తున్నారు. చర్చనీయాంశాల్లో ఉక్రెయిన్ సంక్షోభాన్ని చేర్చాలని చూస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. "జి 20 దేశాలు ఆర్థిక, ద్రవ్యపరమైన అంశాలపైనే దృష్టి కేంద్రీకరించాల్సి ఉంది. కానీ గత ఏడాది నుండి, కొన్ని రాజకీయ అంశాలను కూడా చర్చిం చాలని ఈ గ్రూపులోని కొంతమంది సభ్యులు నిర్ణయించారు. అది మాకు ఆమోద యోగ్యం కాదు." అని అలీపోవ్ చెప్పారు. ఈ అంశాన్ని ఎజెండాలో భాగంగా చేర్చడంపై ఏకాభిప్రాయం రాని పక్షంలో దాన్ని తొలగించాలని అన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను చర్చించి, స్పందించేందుకు జి 20 ఏర్పాటైందని, భౌగోళిక, రాజకీయ సమస్యల కోసం కాదని చెప్పారు. మరే ఇతర సముచితమైన వేదికలపైనైనా ఉక్రెయిన్ యుద్ధం గురించి చర్చించడానికి మాస్కో సిద్ధంగా వుందన్నారు. జి 20కి అధ్యక్షురాలిగా భారత్‌కు గల ప్రాధాన్యతలకు రష్యా మద్దతిస్తుందన్నారు. వీటిలో సుస్థిర అభివృద్ధి, వాతావరణ మార్పులు, సర్వతోముఖాభివృద్ధి, డిజిటల్‌కు పరివర్తన వంటి అనేక అంశాలు వున్నాయన్నారు. భారత్ ఇప్పటికే ఏదైతే ఎజెండా పెట్టిందో దానిపైనే చర్చజరగగలదని ఆశిస్తున్నట్లు రష్యా పేర్కొంది. అంతర్జాతీయ వ్యవహారాల్లో భారత్ పాత్ర గురించి మాట్లాడుతూ, అతి త్వరలోనే నిర్ణయాత్మక కేంద్రాల్లో ఒకటిగా భారత్ మారుతుందని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయంగా, సమానత్వం, న్యాయంతో కూడిన బహుళ ధృవ ప్రపంచానికి మద్దతునివ్వాలన్నదే తమ ప్రాధాన్యత అని అలీపోవ్ చెప్పారు.



8న మోడీతో బైడెన్ భేటీ

జి 20 సదస్సులో పాల్గనేందుకు వచ్చే వారం భారత్ వస్తున్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఈ నెల 8వ తేదీన ప్రధాని మోడీతో భేటీ కానున్నారు. ఈ మేరకు వైట్‌హౌస్ ఒక ప్రకటన చేసింది. 9. 10 తేదీల్లో జి 20 సదస్సు జరుగుతుండగా, దానికి ఒక రోజు ముందుగా ఇరువురు నేతలు సమావేశం కానున్నారు. పరిశుద్ధ ఇంధనానికి పరివర్తన చెందడంతోపాటు వాతావరణ మార్పులపై పోరు సహా పలు అంతర్జాతీయ అంశాలపై ఉమ్మడిగా సాగించాల్సిన పోరాటంపై జి 20 దేశాలు చర్చిస్తాయి.

## ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కుమారుని వివాహా నికి హాజరైన ముఖ్యమంత్రి కేసీఆర్



**టి మీడియా, సెప్టెంబర్ 3,కామారెడ్డి :** వచ్చే ఎన్నికల్లో గజ్వేల్‌తోపాటు కామారెడ్డిలో సైతం పోటీచేస్తానని ప్రకటించిన సీఎం కేసీఆర్ తొలిసారిగా ఆదివారం కామారెడ్డిలో పర్యటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఘన స్వాగతం లభించింది. ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కుమారుని వివాహానికి సీఎం కేసీఆర్ హాజరయ్యారు.నూతన వధూవరులను ఆశీర్వదించారు. అయితే నియోజక వర్గ ప్రజలు, యువత హర్షాతిరేకాలతో కేరింతలతో ముఖ్యమంత్రికి స్వాగత నినాదాలు పలికారు.సీఎం కేసీఆర్ రావాలి స్వాగతం కామారెడ్డికి సుస్వాగతం కేసీఆర్ రావాలి కేసీఆర్ కావాలి,జై కేసీఆర్.. దేశ్ కీ నేత కేసిఆర్,అనే నినాదాలతో వివాహ వేదిక దద్దరిల్లింది. కరచాలనం చేస్తూ, ఫొటోలకు అవకాశమిస్తూ, దారి పొడవునా అభిమానులకు పార్టీ కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్ఎస్ అధినేత ముందుకు సాగారు.

# ఎంపీ నామ విస్తృత పర్యటన

## - పలు కుటుంబాలకు పరామర్శ

**టి మీడియా, సెప్టెంబర్ 3,ఖమ్మం:** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం నగరం తో పాటు జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ నామ ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని నెహ్రూనగర్ లో శరత్ చంద్ర గారి హాస్పటల్ ను ప్రారంభించి, శుభాశీస్సులు అందజేశారు. అనంతరం ఖమ్మం బాలాజీనగర్ లోని శ్రేష్ట హాస్పటల్ లో తాళ్లూరి హరీష్ గారి తండ్రి తాళ్లూరి మలేశ్వరరావు గారిని నామ గారు పరామర్శించారు.అలాగేఖమ్మం ఆర్.టి.ఓ ఆఫీస్ రోడ్ లో ఉంటున్న ఎన్.ఆర్.ఐ క్రిష్ణప్రియ గారి కాలు ఫ్యాక్చర్ అయ్యింది. వారిని కూడా నామ గారు పరామర్శించారు. కార్పోరేటర్ పైడిపల్లి రోహిణి తదితరులు పాల్గొన్నారు.ఖమ్మం రూరల్ మండలం కరుణాగిరి లో గునుగుంట్ల శ్రీనివాసు (వాసు స్వామి) మాతృమూర్తి లక్ష్మీ గారు ఇటీవల చనిపోయారు. వారి కుటుంబ సభ్యులను కూడా నామ గారు పరామర్శించారు.కార్యక్రమాల్లో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల



వెంకటేశ్వరరావు, , పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ , రూరల్ మండల రైతు కన్వీనర్ అక్కినపల్లి వెంకన్న,తాళ్లూరి శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, జర్పుల వెంకన్న, లక్ష్మణ్ నాయక్, రమేష్ , నామ సేవా సమితి నుంచి మునిగంటి భార్గవ్ ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు కొత్త రైల్వే ప్రాజెక్టులు

## - నిధులు కూడా మంజూరు

## - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



**టీ మీడియా, సెప్టెంబర్ 3, హైదరాబాద్:** తెలంగాణకు సంబంధించిన **FLS** మంజూరైన ప్రాజెక్టుల్లో.. మొదటిది దశాబ్దాలుగా ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల ప్రజల ఆకాంక్షలను పూర్తిచేయనుంది. ఆదిలాబాద్, ఇచ్చోడ, నేరడిగొండ, నిర్మల్, బాల్కొండ, ఆర్మూర్, బోధన్, బాన్సువాడ, నిజాంపేట్, సంగారెడ్డి మీదుగా పటాన్‌చెరు వరకు ఈ రైలు మార్గం ఉంటుంది. ఉత్తర తెలంగాణను ఇటు హైదరాబాద్‌తోనూ, ముంబై తోనూ, అటు నాగ్‌పూర్ మీదుగా దేశరాజధాని ఢిల్లీతో ఈ మార్గం అనుసంధానం చేస్తుంది. ఇది ఈ రెండు పాత జిల్లాల చిరకాల కోరిక. ఉత్తర తెలంగాణలో లైఫ్ లైన్ గా ఈ ప్రాజెక్ట్ మారుతుందని చెప్పొచ్చు. ఈ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో ఆర్థికాభివృద్ధితోపాటుగా వ్యవసాయ ఉత్పత్తులను రైతులు మార్కెట్‌కు తరలించేందుకు వీలవుతుంది. ఈ ప్రాజెక్టు మొత్తం పొడవు: 317 కి.మీ. అంచనా వ్యయం సుమారు: రూ. 5,706 కోట్లు.రెండో మెగా ప్రాజెక్టు దక్షిణ తెలంగాణ ప్రాంతాన్ని అనుసంధానం చేస్తుంది. పాత వరంగల్ జిల్లా, ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నుంచి.. కూసుమంచి, పాలేరు, మోతే, సూర్యాపేట, నల్గొండ, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, వనపర్తి మీదుగా గద్వాల్‌కు ఈ ప్రాజెక్టు అనుసంధానం అవుతుంది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని ముఖ్యమైన ప్రాంతాలన్నీ ఈ కొత్త రైల్వే లైను ప్రాజెక్టు ద్వారా అనుసంధానం అవుతాయి. రైతుల మేలు కోసం కాటన్ ఎగుమతికి, బియ్యం రవాణాకు, గ్రానైట్ తరలింపునకు.. ఈ లైన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. సింగరేణి కాలరీస్ నుంచి కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలను కలపడం ద్వారా వాణిజ్య అవసరాలకు కూడా ఈ రైల్వే లైన్ చాలా బాగా ఉపయోగ పడుతుంది. ఈ ప్రాజెక్టు మొత్తం పొడవు: 296 కి.మీ, అంచనా వ్యయం సుమారు: రూ.5,330 కోట్లు.మూడో కీలకమైన ప్రాజెక్టు కాచిగూడ (ఉందానగర్) నుంచి జగ్గయ్యపేట రంగారెడ్డి జిల్లా మీదుగా.. చిట్యాల, నకిరేకల్, మునుగోడు, సూర్యాపేట, జగ్గయ్యపేట నియోజకర్గాలను ఈ ప్రాజెక్టు అనుసంధానం చేస్తుంది. 65వ నెంబరు జాతీయ రహదారికి (విజయవాడకు వెళ్లే) సమాంతరంగా ఈ ప్రాజెక్టు ఉంటుంది. అంతేకాదు.. తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఏపీ రాజధాని అమరావతిలను కలిపే అతి తక్కువ దూరం కలిగిన రైల్వే మార్గం ఇది కాబోతున్నది. ఈ ప్రాంతంలో ప్రజారవాణాకు, వాణిజ్య అవసరాలకు ముఖ్యంగా.. సిమెంట్ ప్లాంట్లకు కొత్త లైన్ ద్వారా చాలా లబ్ధి జరుగుతుంది. ఈ ప్రాజెక్టు పొడవు: 228 కి.మీ, అంచనా వ్యయం సుమారు: రూ.4,104 కోట్లు.నాలుగో ముఖ్యమైన ప్రాజెక్టు కరీంనగర్ - హసన్‌పర్తి లైన్. మానకొండూరు, హుజూరాబాద్ లను నేరుగా హైదరాబాద్ తో కలుపుతుంది. గ్రానైట్ ఉత్పత్తులను నేరుగా కాకినాడ ఓడరేవుకు పంపేందుకు ఈ రూట్ చాలాకీలకం కానుంది.ఈ ప్రాజెక్టు పొడవు: 62 కి.మీ. అంచనా వ్యయం సుమారు: రూ.1,116 కోట్లు.ఐదో ముఖ్యమైన ప్రాజెక్టు భూపాలపల్లి - కాజీపేట కొత్త లైన్. గిరిజన జిల్లాగా పేరొందిన ఆస్పిరేషనల్ జిల్లా అయిన.. భూపాలపల్లి, జగదల్ పేట, మల్రిపల్లి ని మెయిన్ ట్రంక్ తో అనుసంధానం చేస్తుంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సమ్మక్క, సారలమ్మ కు వేళ్లే భక్తులకు ఈ మార్గం ఎంతో ఉపయోగ పడుతుంది. భూపాలపల్లి జిల్లాలో సింగరేణి బొగ్గును పవర్ ప్లాంట్లకు తరలించేందుకు, లేటరైట్, డోలమైట్, నల్లగ్రానైట్, సున్నపురాయి తదితర సహజ వనరులను బహిరంగ మార్కెట్ కు తీసుకెళ్లేందుకు కూడా ఈ మార్గంలో ఇది చాలా కీలకమైన ప్రాజెక్టు. ప్రాజెక్టు పొడవు: 64 కి.మీ. అంచనా వ్యయం సుమారు: రూ.1152 కోట్లు.

మిగతా.. 4

# బంగాళాఖాతంలో అల్పపీడనం

## - మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు



**టి మీడియా, సెప్టెంబర్ 3, హైదరాబాద్:** తెలంగాణలోని పలు జిల్లాల్లో జోరు వానలు కురుస్తున్నాయి. రాష్ట్రంలో రెండు, మూడు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. అల్ప పీడనం ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండు, మూడు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాల కురుస్తాయిని తెలిపింది. గంటకు 30 కిలో మీటర్లు వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. వాతావరణ శాఖ పలు జిల్లాలకు రెండు రోజులు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. ఎల్లుండి మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఐదు చోట్ల 11 సెంటీమీటర్ల నుంచి 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట మండలంలోని జానంపేట్ లో 158.8 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డు అయింది.రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలంలో 144.2 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డు అయింది. సూర్యపేట జిల్లా పాలకేడు మండలంలోని అంలంగాపురంలో 135.0 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. వనపర్తి జిల్లా ఘన్ పూర్ లో 121 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్ లో వాతావరణం మారింది.తెల్లవారుజాము నుంచి నగరంలో భారీ వర్షం కురుస్తోంది. నగరంలోని పలు ప్రంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మూడు రోజులు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో తెల్లవారుజాము నుంచి హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో భారీగా వర్షం కురుస్తోంది.గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, కృష్ణా నగర్, ఫిల్మ్ నగర్, అమీర్ పేట్, పంజాగుట్ట, ఎస్ఆర్ నగర్, షేక్ పేట్, మణికొండ, రాయదుర్గం, మెహిదీపట్నం, టోలీచౌకీ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ తోపాటు చాలా ప్రాంతాల్లో జోరుగా వర్షం కురుస్తోంది. చింతల్, సుచిత్ర, జీడిమెట్ల, బాలానగర్, కూకట్ పల్లి సహా పలు ప్రాంతాల్లో వాన దంచికొడుతోంది.

# 45 రోజులలో కరివెన రిజర్వాయర్ కు సాగునీరు

## - నీటిపారుదల శాఖ కార్యదర్శి రజత్ కుమార్

**టి మీడియా, సెప్టెంబర్ 3,మహబూబ్ నగర్:** పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన కరివెన రిజర్వాయర్ కు 45 రోజుల్లో సాగునీటిని తీసుకొస్తామని ,రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ తెలిపారు. ఆదివారం అయన పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింది నార్లాపూర్ వద్ద మొదటి పంపు లో నిర్వహించిన డ్రైరన్ కు హాజరయ్యారు. అనంతరం అక్కడే నీటిపారుదల శాఖ అధికారాలు,రెవెన్యూ,తదితర అధికారులతో సమీక్షించారు.పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులపై సమీక్షించిన తర్వాత మహబూబ్నగర్ జిల్లా పరిధిలోని కరివేన రిజర్వాయర్ కు సంబంధించిన మిషన్ భగీరథ పైపు లైన్ మార్పిడి పనులను బిజినేపల్లి మండలం వట్టెం వద్ద పరిశీలించారు.అనంతరం మీడియా ప్రతినిధులతో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి సుప్రీంకోర్టు, ఎన్జీటీ అలాగే పర్యావరణ క్లియరెన్స్ లు అన్ని వచ్చిన తర్వాత ఆదివారం మొదటి పంపు వద్ద డ్రై రన్ నిర్వహించడం జరిగిందని, మూడు వారాలలో మొదటి మోటార్ ద్వారా వాటర్ ను పంపింగ్ చేస్తామని తెలిపారు. నిబంధనల ప్రకారం ముందుగా నార్లాపూర్ రిజర్వాయర్ ను నింపిన తర్వాత ఏదుల, వట్టెం రిజర్వాయర్లను నింపుతూ, 45 రోజుల్లో కరివెన రిజర్వాయర్ కు సాగునీటిని తీసుకువస్తామని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేవని ,మిషన్ భగీరథకు సంబంధించి వట్టెం వద్ద పైపు మార్చే చిన్న సమస్యను, అదేవిధంగా కుడికిల్ల వద్ద ఉన్న డీప్ కట్ సమస్యను సైతం పరిష్కరించి సాగునీటిని తీసుకు వస్తామని తెలిపారుఉత్తర



తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు, ప్రజలకు ఆశీస్సులు కల్పించినట్లుగానే పాలమూరు-రంగారెడ్డి ద్వారా పాలమూరు జిల్లాతో పాటు, రంగారెడ్డి జిల్లా కు ప్రభుత్వం సాగునీటి ఆశీస్సులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సాగునీట ి పారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ మురళీధర్ రావు, మహబూబ్ నగర్ జిల్లా ప్రజక్టుల సీఈ బివి రమణారెడ్డి ,నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ,ఎస్ ఈ చక్రధరం, శ్రీనివా సులు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, బిజినేపల్లి తహసీల్దార్ శ్రీరాములు, తదితరులు ఉన్నారు.

# బలవంతంగా కుకీ కుటుంబాల తరలింపు

## - సైన్యం దుందుడుకు చర్య

**టీ మీడియా, సెప్టెంబర్ 3,ఇంఫాల్ :** ఇంఫాల్‌లో చిట్టచివరి కుక్షీజో కుటుంబాన్ని కూడా భద్రతా బలగాలు శనివారం తెల్లవారు జామున బలవంతంగా తరలించాయి. మే 3న మణిపూర్‌లో జాతుల ఘర్షణ, హింసాకాండ చెలరేగినా వీరందరూ అక్కడే వున్నారు. వారిని ప్రస్తుతం బలవంతంగా అక్కడ నుండి వేరే ప్రాంతానికి తరలించారు. ఇంఫాల్ ఈస్ట్‌లోని న్యూ లాంబులేన్ నుండి సేనాపతి జిల్లాలోని మాట్‌బంగ్‌కు తరలించేందుకు సురక్షితమైన దారిని ఏర్పాటు చేసినట్లు భద్రతా బలగాలకు చెందిన వర్గాలు తెలిపాయి. పౌర యంత్రాంగం చేసిన అభ్యర్ధన మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. చాలా కాలం నుండి గిరిజనులు అక్కడ వుంటున్నారని, కానీ వారు దాడులకు లక్ష్యాలుగా మారారని ఆ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర రాజధానిలోని నట్టనడిబడ్డున గల న్యూ లాంబులేన్ ఏరియాలో నివసిస్తున్న దాదాపు 300 గిరిజన కుక్షీజో కుటుంబాలు, హింస చెలరేగిన తర్వాత క్రమంగా అక్కడ నుండి వెళ్లిపోయాయి. 24మందితో కూడిన ఐదు కుటుంబాలు మాత్రం ఎక్కడకూ వెళ్లకుండా అక్కడే వుండిపోయాయి. ముఖ్యమంత్రి నివాసానికి కేవలం రెండు కిలోమీటర్ల దూరం కూడా లేని ఈ ఏరియాను కేంద్ర భద్రతా బలగాలు, భారత సైన్యం 24గంటలూ కాపలా కాశాయి. ఆగస్టు 27న కొంతమంది దుండగులు కుకీ కుటుంబానికి చెందిన ఖాళీ ఇల్లును తగలబెట్టారు. ఆ మంటలు కొన్ని మెయితీ ఇళ్లకు కూడా పాకాయి. దాంతో స్థానికులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయు గోళాలు ప్రయోగించారు. 1990 నుంచి నివసిస్తున్నందున తాను ఇంటిని ఖాళీ చేయలేదని ఎస్.ప్రిమ్ వైఫీ (78) చెప్పారు. మెయితీలకు తాము ఇక్కడ



వుండడం ఇష్టం లేదని అన్నారు. శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత భద్రతా బలగాలు తమ ఇంటికి వచ్చి తక్షణమే ఇల్లు ఖాళీ చేయాల్సిందిగా కోరాయని చెప్పారు. మరో జత దుస్తులు లేదా స్వెట్టర్ లేదా జాకెట్, చివరకు టూత్‌పేస్ట్ కూడా తెచ్చుకోలేకపోయామని వైఫీ ఆవేదన వ్యక్తం చేశారు. సైనిక వాహనంలో తమను 25 కిఓలోమీటర్ల దూరంలోని అస్సాం రైఫిల్స్ కేంప్ వద్దకు తీసుకువచ్చారని, అక్కడ రాత్రంతా టెంట్ కింద చల్లని నేలపై కూర్చుని గడిపామని చెప్పారు. ఇలా బలవంతంగా తమను కిడ్నాప్ చేసిన తరహాలో తరలించడం పట్ల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మణిపూర్ దర్బార్‌లో పనిచేసిన క్లర్కుల కుటుంబాల నాల్గవ తరానికి చెందినవారు వీరంతా. వందేళ్లకు పైగా వీరు ఇక్కడ సెటిలై పోయారు. లాంబూ అంటే క్లర్కు అని అర్థం. లాంబులేన్ అంటే క్లర్కులు నివసించే ప్రాంతం.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

## - ఎంపీపీ తుడి మేఘారెడ్డి




**టీ మీడియా, సెప్టెంబర్ 3, అడ్డాకల్:** అడ్డాకల్ మండలం బలీదుపల్లి గ్రామానికి చెందిన సుగురు శ్రీనివాసులు, అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. అయన మరణవార్త బలీదుపల్లి గ్రామానికి చెందిన యువకుల ద్వారా తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ నేత టి.మేఘారెడ్డి దహన సంస్కరాల ఖర్చుల నిమిత్తం రూ,5,000/- టిఎంఆర్ యువసేన సభ్యుల ద్వారా అందచేయించడం జరిగింది. ఆపద సమయంలో వారికి ఆర్థిక సహాయం చేసినందుకు కుటుంబసభ్యులు మేఘారెడ్డి కి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకట్రామిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, బాలకృష్ణ, సాదేవుడు, బాలకృష్ణ యాదవ్, కురుమూర్తి యాదవ్, సాకలి శివ, అడ్డాకుల మండల్ యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఆంజనేయులు యాదవ్ దితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్ కి వెళ్లిన నాయకులు



**టీ మీడియా, సెప్టెంబర్ 3, వనపర్తి బ్యూరో :** గాంధీభవన్లో ఎన్నికల కమిటీ మీటింగ్ జరుగుతున్నందున ఆదివారం అక్కడికి వెళ్లిన వనపర్తి నాయకులు చిన్నారెడ్డి హటావో కాంగ్రెస్కు బచావో ఉంటూ గాంధీభవనం గడప తొక్కి పిసిసి కమిటీ మెంబర్లకు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి, సీఎల్పీ లీడర్ బట్టి విక్రమార్కకి,మాజీ అధ్యక్షుడు సీనియర్ నాయకులకు మెమొరండం ఇచ్చి వనపర్తి కాంగ్రెస్ను రక్షించాలని, కాంగ్రెస్ గెలవాలంటే కొత్తవారికి అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది.పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి, సీఎల్పీ లీడర్ బట్టి విక్రమార్క,మాజీ అధ్యక్షులు ఉత్తంకుమార్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, బీసీ నాయకులు వి. హనుమంతరావు కి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కి, అజారుద్దీన్ కి, పొన్నాల లక్ష్మయ్య కి, బొంగులేటి శ్రీనివాసరెడ్డి కి,వనపర్తి పరిస్థితి వివరించి చిన్నారెడ్డి నిలబడితే , డిపాజిట్ కూడా రాదని, కార్యకర్తలను చూస్తూ ఎలక్షన్ల చేసే వ్యక్తులు గెలుస్తారని ఈ సందర్భంగా వారికి అన్ని విషయాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీసీ డెలిగేట్ శంకర్ ప్రసాద్, మాజీ బీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, సోలిపురం రవీందర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గంధం రాజశేఖర్, ఉమ్మల రాములు, తిమ్మన్నగారి రాములు, రాజా గౌడ్, వినయ్ రంజిత్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ప్రగాఢ సంతాపం

## - మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**టీ మీడియా, సెప్టెంబర్ 3, అడ్డాకుల:** అడ్డాకుల మండలం, బలిజపల్లి గ్రామానికి చెందిన కుమార్ శీను అకాల మరణం పట్ల, కుమ్మరి శ్రీనుకు ప్రగాఢ సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తపరిచిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండల పరిధి లోని బలీదుపల్లి గ్రామ వాస్తవ్యులు కుమ్మరి సుగురు శ్రీను ఆరోగ్యం క్షిణించి నిన్న తుది శ్వాస విడిచారు. స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. దహన సంస్కరణల నిమిత్తం స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా రూ,5,000 /- ఆర్థిక సాయం పంపడం జరిగింది. మంత్రి గారి సూచనల మేరకు స్థానిక బిఆర్ఎస్ నాయకులు మృతుని స్వగృహానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ నర్సింహ, బిఆర్ఎస్ నాయకులు అడ్డాకల్ మండల యాదవ కమిటీ యూత్ ప్రెసిడెంట్ యం.శ్రీధర్ యాదవ్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ ప్రేసిడెంట్ ఎస్.నర్సింహ, ఎస్.రాములు, ఆటో నర్సింహ, గడ్డం నర్సింహ, కుమ్మరి కొండన్న, మహేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యుని స్మారకార్థం..

## - ఆశ్రమానికి విరాళం




**టీ మీడియా, సెప్టెంబర్ 3, గోదావరిఖని :** దివంగతుడైన ఆడెపు స్టెల్లింగ్ బాబు పుట్టినరోజును పురస్కరించుకొని ఆయన స్మారకార్థం,ఆదివారం ఎన్టీపీసీకి చెందిన ఆయన సోదరి అనుపమ,బావ, అల్లుడు మొగరం గట్టయ్య,యశ్వంత్ గోదావరిఖని గాంధీ నగర్ లోని ఎండిహెచ్ డబ్ల్యూఎస్ బాలల సంరక్షణ సంస్థలోని పిల్లలకు అన్నదానం కోసం ఆదివారం 5వేల రూపాయలు విరాళంగా అందజేశారు. సంస్థలోని చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు,పండ్లు పంచారు.స్టెల్లింగ్ బాబు ఆత్మ శాంతి కోసం చిన్నారుల మధ్య ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు పోచంపల్లి రాజయ్య, భూలక్ష్మి తదితరులున్నారు.

# రైల్లో దొంగతనానికి వెళ్లి

# చావు అంచున 80కి.మీ వేగంతో ప్రయాణం



**టీ మీడియా, సెప్టెంబర్ 3, బెగుసరాయ్:** వెళ్తున్న రైలు కిటికీకి దొంగ వేలాడుతున్న వీడియో ఒకటి వెలుగులోకి వచ్చింది. కిటికీకి వేలాడుతున్న దొంగ సాయం కోసం కేకలు వేయడం వీడియోలో చూడొచ్చు. ఈ వీడియో నెట్టింట్లో పెద్ద ఎత్తున వైరల్ అవుతోంది. ఈ సంఘటన బీహార్ రాష్ట్రంలోని బెగుసరాయ్ ప్రాంతంలో జరిగింది. రైలు కిటికీకి వేలాడుతున్న దొంగ చోరీకి పాల్పడేందుకు స్టేషన్లో ఆగి ఉన్న రైలు వద్దకు చేరుకున్నాడు. ఈ క్రమంలో రైలులోపల ఉన్న ఎవరో అతడిని చూసి పట్టుకున్నారు. అదే సమయంలో రైలు కదలడం ప్రారంభించింది. తప్పించుకునే దారి లేక దొంగ కిటికీకి వేలాడుతూ ప్రాణాపాయ స్థితిలో ప్రయాణించాడు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో, దొంగ క్షమాపణలు చెప్పడం చూడవచ్చు.దొంగ రైలు కిటికీకి కొన్ని కిలోమీటర్ల దూరం వరకు అలాగే ప్రయాణించాడు. కదులుతున్న రైలులో దొంగ స్వయంగా గ్రిల్ పట్టుకోగా, లోపల ఉన్నవారు కూడా కిందపడకుండా అతడి చేయి పట్టుకున్నారు. బచ్వాడ జంక్షన్కు చేరుకునే వరకు అలాగే ప్రయాణం సాగింది. రైలు ఆగిన తర్వాత ప్రయాణికులు దొంగను రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్కు అప్పగించారు.

# విద్యాసంస్థల పేరుతో రూ35 కోట్లు మోసం

## - దంపతులు అరెస్ట్



**టి మీడియా, సెప్టెంబర్ 3, హైదరాబాద్:** విద్యాసంస్థలో భాగస్వామ్యం అంటూ ఏలూరుకు చెందిన దంపతులు చాలా మంది మోసం చేసినట్టు విచారణలో తేలిందిమోసగించిన కేసులో భార్యాభర్తల్ని హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. హిమాయత్‌నగర్‌లో ఐటీ కంపెనీ నిర్వహిస్తున్న శ్రీనివాస్, అమెరికాలోని తన స్నేహితుడు సుధాకర్ సూచనతో శ్రీహర్షిత విద్యాసంస్థల నిర్వాహకులను కలిసారు. గుంటూరు, ఏలూరుల్లోని తమ విద్యాసంస్థల్లో పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని చెప్పడంతో శ్రీనివాస్ విడతలవారీగా రూ. 7 కోట్ల 27 లక్షలకు పైగా ఇచ్చారు. తర్వాత లాభాల్లో వాటా ఇవ్వక పోవటంతో శ్రీనివాస్ పలుమార్లు రాణి దంపతులను ప్రశ్నించారు. విద్యాసంస్థల పేరుతో 35 కోట్ల రూపాయలు మోసం చేసిన దంపతుల్ని హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఏలూరుకు చెందిన రాణి-ధర్మరాజు దంపతులు శ్రీహర్షిత విద్యాసంస్థల విస్తరణ పేరుతో పెద్ద మొత్తంలో వసూళ్లు చేశారు. భాగస్వామ్యం ఇస్తామని నమ్మబలికారు. ఈ క్రమంలో హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త శ్రీనివాస్ నుంచి దాదాపు ఏడుకోట్ల రూపాయలు వసూలు చేశారు. మొదట్లో బాగానే ఉన్నా.. ఆ తర్వాత లాభాల్లో వాటా ఇవ్వకుండా బెదిరింపులకు దిగారు. వ్యాపారవేత్త పోలీసుల్ని ఆశ్రయించడంతో . దీంతో దంపతుల్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. హిమాయత్‌నగం ్లో ఐటీ కంపెనీ నిర్వహిస్తున్న శ్రీనివాస్.. అమెరికాలోని తన స్నేహితుడు సుధాకర్ సూచనతో శ్రీహర్షిత విద్యాసంస్థల నిర్వాహకుల్ని కలిశాడు. గుంటూరు, ఏలూరులోని తమ విద్యాసంస్థల్లో ఇన్వెస్ట్ చేస్తే లాభాలు వస్తాయని నమ్మించారు. దీంతో 7కోట్ల 27 లక్షల రూపాయలు పెట్టుబడిగా పెట్టాడు శ్రీనివాస్. ఆ తర్వాత లాభాల్లో వాటాలు ఇవ్వకపోగా.. రాణి దంపతులు బెదిరింపులకి దిగారు. దీంతో సీసీఎస్ పోలీసుల్ని ఆశ్రయించాడు శ్రీనివాస్. కేసు నమోదు చేసి దంపతుల్ని అరెస్ట్ చేశారు.

# మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం



**టీ మీడియా, సెప్టెంబర్ 3, వనపర్తి బ్యూరో :** ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఉద్యోగాల కల్పన కోసం 2023 సెప్టెంబర్ 1 నుండి 7 వరకు దేశవ్యాపిత క్యాంపెయిన్ నిర్వహించాలని కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం వనపర్తి జిల్లా వనపర్తి జిల్లా గాంధీనగర్ కర్రెమ్మగుడి, వార్డులో, లక్ష్మీనరసింహ కాలనీ 9 వ వార్డు లో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయి లీల మాట్లాడుతూ కూరగాయల ధరలు విపరీతంగా ఊహించని రీతిలో పెరిగాయి. నిత్యవసరాలు పప్పులు చక్కెర పాలు ఉప్పు అల్లం పచ్చిమిర్చి బంగాళదుంప బియ్యం గోధుమలు వంటి పదార్థాలు ధరలు కొన్ని నెలలుగా పెరుగుతున్నాయి. డీజిల్ పెట్రోల్ అంతర్జాతీయంగా చమురు ధరలు నిలకడగా ఉన్నప్పటికీ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించడంలో ప్రభుత్వం విఫలమైంది.పేదలపై పన్నులు విధించడం ధనికులకు సబ్సిడీ ఇవ్వడం కేంద్ర బిజెపి విధానం. ఈ ప్రభుత్వం 13 సార్లు గ్యాస్ రేట్లు పెంచడం జరిగింది వంట గ్యాస్ ఎల్ పిజి గ్యాస్ సిలిండర్ ధరను నిరంతరం పెంచుతూ సామాన్య ప్రజల జీవనంపై మోడీ ప్రభుత్వం దారుణంగా దెబ్బతీసింది.ద్రవ్యోల్బణం వినియోగదారుల ధరల సూచి గరిష్ట సాయికి చేరింది. నిరుద్యోగం ప్రతిఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగాన్ని నిర్మూలిస్తామని హామీ ఇచ్చి బిజెపి అధికారంలోకి వచ్చింది. 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేయాలి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద ఆర్థిక విధానాలను దూకుడుగా అమలు చేయడం వల్ల అధిక ధరలు నిరుద్యోగం పెరుగుతున్నాయి పలు అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్యామల శాంతమ్మ ఉమా రంజబి ,కషమ్మ ,శేషమ్మ వెంకటమ్మ,ఎల్లమ్మ, బలకిష్టామ తదితరులు రెండు వార్డుల మహిళలు పాల్గొన్నారు.

# భారీ వర్షంలో భగీరథునిలా రిలే నిరాహార దీక్ష



**టీ మీడియా, సెప్టెంబర్ 3, జన్నారం:** అతనొక్కడే ఎవరూ మద్దతు ఇవ్వకుండా మండలంలో విద్యుత్ సమస్య ఇక ఎప్పుడూ ఉండకూడదని ముందుకు వచ్చి భగీరథునిలా భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉరుముల మెరుపుల మధ్య రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తూనే ఉన్నాడు అతనే మండలంలోని పోనకల్ గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు శ్రీరాముల భూమాచారి. వివరాలకు వెళ్తే మండల కేంద్రంలోని చిరువేపారస్తులు ప్రజలు నిరంతర విద్యుత్ సమస్యతో బాధపడుతున్నారని ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో తెలియని అయోమయ స్థితిలో జీవనం గడుపుతున్నారని దీనికి ఒకటే మార్గంగా భావించి మండల కేంద్రంలో 132 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తేనే ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం చేకూరుతుందని దీనికోసం ఎంత దూరం అయిన వెళ్లే దిశగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం యందు ఏడు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. ఆదివారం రోజున ఉరుములు మెరుపులు తో కూడిన భారీ వర్షం నీ సైతం లెక్కచేయకుండా లక్ష్యంగా నిరంతరమానంగా నిరాహార దీక్ష కొనసాగించారు. వీరి దీక్షను చూసి మండలంలోని ప్రజలు ట్విట్టర్ ద్వారా మంత్రులకు వీడియో పంపి సమస్య పరిష్కరించాలని కోరారు. అలాగే మండలంలోని ప్రజలందరూ వారికి మద్దతు తెలిపి విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం పోరాటం చేస్తున్నటువంటి భూమాచారి కొనియాడారు. అలాగే సబ్ స్టేషన్ నే సాధనగా భయపడకుండా భారీ వర్షాన్ని లెక్కచేయకుండా దీక్ష చేస్తున్నటువంటి భూమాచారిని చూస్తూ ఉండకుండా అధికారులు స్పందించి సబ్ స్టేషన్ ఏర్పాటు విషయంలో హామీ ఇచ్చి అతని దీక్ష చేయాలని పలువురు కోరారు.


# పారిశుధ్య కార్మికుల హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

## - లేదంటే సమ్మె చేపడతాం




**టీ మీడియా, సెప్టెంబర్ 3, ఖిల్లా ఘనపురం:** ఆదివారం ఖిల్లా ఘనపురం మండలం గ్రామపంచాయతీ కార్మికుల విస్తృత స్థాయి సమావేశము జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ లో పి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ 34 రోజుల గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ప్రభుత్వం హామీ మేరకు విరమించిన నేటికీ గ్రామపంచాయతీ కార్మికుల ప్రధానమైన కోర్కెలు మల్టీపర్పస్ వర్కరు రద్దు కాలేదని కారోబారు బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ ఇవ్వలేదు సహాయ కార్యదర్శి కనీస వేతనము జీవో నెంబర్ 60 ప్రకారం మున్సిపల్ కార్మికుల వలె రూ .15,600/-, 19500/- కేటగిరీల వేతనాలు ఇవ్వలేదని కేవలం ప్రమాద బీమా ఐదు లక్షలు ప్రకటించడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి కరోనాకాలంలో ప్రాణాలు తెగించి పనిచేసిన గ్రామపంచాయతీ కార్మికులకు పై అన్న సలాం అంటున్న ముఖ్యమంత్రి సలాములు కావు కడపకు తిండి కావాలి కనీస వేతనాలు కావాలని డిమాండ్ చేశారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన సమ్మె డిమాండ్లు పరిష్కారం చేస్తే మంచిది లేదంటే అవసరమనుకుంటే దశల వారిగా పోరాటం సమ్మె కూడా జేఏసీ సిద్ధమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన ఖిల్లా ఘనపూర్ మండలం కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శిగా పాన్గంటి శ్రీనివాసులు కోశాధికారిగా ఏ వెంకటేష్ ఉపాధ్యక్షులుగా ఎం దాసు జి పుష్ప ఎం నరసింహులు సహాయ కార్యదర్శిగా పి శ్రీనివాసులు విజయలక్ష్మి కొండ బాలయ్య బిక్షపతి గంగాదేవి 23 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# వర్షాలకు లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్



**టీ మీడియా, సెప్టెంబర్ 3, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి 30 వార్డులోని సాయి నగర్ జంగిదిపురం కాలనీలలో లోతట్టు ప్రాంతాలు వరద నీటితో కాలనీలో పెద్ద ఎత్తున వరద నీరు ప్రవేశించి ఇళ్ల మధ్యల సముద్రాన్ని తలపించే విధంగా నీరు ఎక్కడికి ఎక్కడ నిలిచిపోయాయి. సమస్య తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఆదివారం కాలనీ కలియతిరిగి నీటిని డ్రైనేజీల ద్వారా జెసిబి ద్వారా తొలగించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ వరద నీటి కాలువ నిర్మాణం లేకపోవడంతో చిన్న వర్షాలకు కూడా నీరు కాలనీల ఇళ్ళ మధ్యలో ప్రవేశించి పాదాచారులకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారని అని అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే వరదనీటి కాలువలకు అంచనాలు తయారు వరద కాలువలు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను మంత్రి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ద్వారా వరద నీటి కాలువలకు ప్రత్యేక నిధులను మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కురుమయ్య, రవి, వాకిటి నారాయణ, జంగిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**టీ మీడియా, సెప్టెంబర్ 3, ఖిల్లా ఘనపురం:** ఉమ్మడి మహబుబ్ నగర్ జిల్లాలోనే మొట్టమొదటి గ్యాస్ట్రో, లివర్ సంబంధించిన వైద్య నిపుణులు డాక్టర్ వివేక్ సాగర్ పల్లెపాగ వారి ఆధ్వర్యంలో ఖిల్లా ఘనపురం మండలంలో 10 వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ వైద్య శిబిరంలో దాదాపుగా 315 మంది ప్రజలకు ఉచితంగా పరీక్షలు చేయడము మరియు ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వివేక్ సాగర్ పల్లెపాగవారు మాట్లాడుతూ లివర్ సమస్యలకు మరియు పసిరికలు ప్యాంక్రియాసిస్ అన్నా వాయిక క్యాన్సర్ కడుపులో నీరు పితాషియం మార్గంలో రాళ్లు ఆపరేషన్ లేకుండా ఇండస్కోపీ ద్వారా తీయబడును మరియు బ్లడ్ వాంతింగ్ కేసెస్ పాయిజన్ కేసెస్ అత్యాధునికమైన పరికరాలతో మా హాస్పిటల్ నందు చూడబడును అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ క్యామా వెంకటరమణ జడ్పిటిసి సామ్యా నాయక్ ఎంపీపీ కృష్ణనాయక్ ఉప సర్పంచ్ బండారి యాదగిరి డాక్టర్ శామ్యూల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చీఫ్ మార్కెటింగ్ మేనేజర్ టి రామక్రిష్ణ మార్కెటింగ్ మేనేజర్ ఆంజనేయులు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హైవేపై లారీ దగ్ధం, డ్రైవర్ సజీవ దహనం



**టి మీడియా, సెప్టెంబర్ 3,కూసుమంచి:** ఖమ్మం- సూర్యాపేట జాతీయ రహదారిపై ఆదివారం డీసీఎం తగలబడింది. మంటల్లో డ్రైవర్ మృతి చెందాడు. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. కూసుమంచి మండలం గురవాయిగూడెం తండా సమీపంలో కెమికల్ లోడుతో వెళ్తున్న డిసిఎంలో మంటలు రావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. గాయపడిన వ్యక్తిని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో కాసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

# మృతిరాలి కుటుంబ సభ్యులకు పరామర్శ

## - డా.జి.చిన్నారెడ్డి



**టి మీడియా, సెప్టెంబర్3, శ్రీరంగాపురం:** శ్రీరంగాపురం కి చెందిన ప్రముఖ రిపోర్టర్ రంగస్వామి నాయుడి తల్లి చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి & ఏఐసీసీ కార్యదర్శి డా.జి.చిన్నారెడ్డి నివాళులు అర్పించారు. వారి వెంట ముఖ్య నాయకులు వారి స్వగ్రామానికి వెళ్లి పూల మాల వేసి సంతాపం తెలియజేయడం జరిగినది. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటాం అని చెప్పడం జరిగింది.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**టీ మీడియా, సెప్టెంబర్ 3, వనపర్తి బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా కేంద్రంలో ఆదివారం వివాహ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. మానవపాడు మండల కేంద్రానికి చెందిన బీచుపల్లి నాయుడు( రియల్ ఎస్టేట్ మేనేజింగ్ డైరెక్టర్) కుమారుని నూతన వధూవరులు అరుణ్. వరలక్ష్మి వివాహానికి కనెక్షన్ హాల్ లో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అల్లంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు అబ్రహం,బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా బోనాల పండుగ



**టీ మీడియా, సెప్టెంబర్ 3, నడిగూడెం :** మండలంలోని వల్లాపురం గ్రామంలో ముత్యాలమ్మ బోనాల పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు ఎత్తుకొని గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరి ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకొని బోనాలు చెల్లించుకొని తమ మొక్కను తీర్చుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అన్ని పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం



**టీ మీడియా, సెప్టెంబర్ 3, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణం ఇందిరా కాలనీ 5వ వార్డుకు చెందిన గంధం మద్దిలేటి తాపీ కూలి మేస్త్రి, ఇటీవలా రోడ్డు ప్రమాదంలో గాయపడగా హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చేర్పించారు,వైద్యులు ఆపరేషన్ చేయాలని సూచించగా పేద కుటుంబమయిన వీరికి ఆపరేషన్ చేయించుకోవడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో సమాచారం తెలుసుకొని రాష్ట్ర వ్యవసాయ శాఖ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి ??వనపర్తి పట్టణ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయల ఎల్ఓసి ని నిరంజన్ రెడ్డి గంధం మదిలేటి కి, ఆపరేషన్ నిమిత్తం ఇప్పించారు. ప్రమాదంలో గాయపడిన గంధం మదిలేటికి హాస్పిటల్ లో ఆపరేషన్ చేయించుకోవడానికి సహాయం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## చిన్నారి వైద్యానికి రూపాయలు ఆర్థిక సహాయం

### - కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్



**టీ మీడియా, సెప్టెంబర్ 03, రామకృష్ణాపూర్ :** చెన్నూర్ మండలం కిష్టంపేట్ గ్రామంలో నివసిస్తున్న ఆత్మకురి మధు తన కూతురు రియశ్రీ గత కొద్ది రోజులుగా డెంగ్యూ జ్వరంతో ఇబ్బంది పడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. నిరుపేద కుటుంబానికి చెందిన రియశ్రీ కి వైద్య ఖర్చులకు, మందులకు, రవాణా కు ఆర్థిక ఇబ్బంది పడుతున్నారు అని సమాచారం తెలుసుకొని ఆదివారం చెన్నూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేష్ ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని, అవసరమైతే మెరుగైన వైద్య చికిత్స కు సైతం తన వంతు సాయం అందిస్తానని తెలిపారు. అనంతరం వైద్యులతో మాట్లాడి రియాశ్రీ ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు.డాక్టర్ రాజా రమేష్ బాబు కు రియాశ్రీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బిక్షాటన చేసుకునే వృద్ధుడు మృతి



**టీ మీడియా, సెప్టెంబర్ 3, బోనకల్లు:** బోనకల్లు మండలం కలకోట గ్రామంలో ఆదివారం నాడు తెల్లవారుజామున భిక్షాటన చేసుకునే వృద్ధుడు మృతి చెందగా సంఘటన స్థలానికి చేరుకున్న బోనకల్లు పోలీసులు మరియు ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తింపు బంధువులకు సమాచారం అందించి మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్.

## బిపీ,షుగర్ క్యాంపును సద్వినియోగించుకోవాలి

### - మేఘ శ్రీ హాస్పటల్ ప్రముఖ వైద్యులు



**టీ మీడియా, సెప్టెంబర్ 3, బోనకల్లు:** బోనకల్ బిపీ, షుగర్ క్యాంపును సద్వినియోగించుకోవాలని మేఘశ్రీ హాస్పటల్ ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్ కోరారు.మండల కేంద్రంలోని మేఘశ్రీ హాస్పటల్ నందు బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించే బిపీ, షుగర్ ప్రత్యేక వైద్య క్యాంపు ఆదివారం విజయవంతంగా ముగిసింది.ఈ సందర్భంగా హాస్పటల్ ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్ మాట్లాడుతూ.. బీపీ, షుగర్ తప్పనిసరిగా మూడు నెలలకు ఒకసారి,అనాగరోగ్యంతో ఉన్నవారు ప్రతి నెల వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించే బిపీ, షుగర్ క్యాంపు పేదలకు ఓ వరమన్నారు.ఈ క్యాంపును మండల ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు. రూ.100 కే నిపుణులైన వైద్యులు పరీక్షించి,నెలకు సరిపడ నాణ్యమైన మందులు పంపిణీ చేయడం జరగుతుందన్నారు. సామాజిక సేవా దృక్పథంతో, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ క్యాంపును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్ చేతుల మీదుగా 100 మంది బిపీ, షుగర్ పేషంట్లకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్,యంగల గిరి,క్యాంపు సహాయకులు ఇవాంజిలిన్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన డిఎస్పీ



**టి మీడియా, సెప్టెంబర్ 3, మేళ్ళ చెరువు :** మేళ్లచెరువు మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వర స్వామి వారిని కోదాడ డిఎస్పీ ప్రకాష్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ చైర్మన్ వద్ర వెంకటరెడ్డి, కార్యనిర్వాణాధికారి గుజ్జుల కొండారెడ్డి సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించగా ఆలయ అర్చకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయ శర్మలు తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం ఆశీర్వచనాలు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కొండారెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మార్వో పోలింగ్ బూతుల పర్యవేక్షణ



**టీ మీడియా, సెప్టెంబర్ 3, రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ లోని పోలింగ్ బూతులను మందమర్రి ఎమ్మార్వో చంద్రశేఖర్,ఆర్.ఐ పద్మ లు పర్యవేక్షించారు. బిఎల్ఓ అధికారులతో మాట్లాడుతూ కొత్త ఓటు నమోదు, తప్పుల సవరణ వాటిపై వేగవంతం చేయాలని, పోలింగ్ బూతులను అధికారులకు సూచించారు. కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారి నుండి పత్రాలను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ అధికారులు నాగరాజు, శ్యామల, సుజాత, సరిత ,వార్డు నాయకులు, కట్ల రమేష్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# స్వార్ధ రాజకీయాల కోసం

### - జిల్లాను బలి చేయాలనుకుంటున్నారు

### - మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**టీ మీడియా, సెప్టెంబర్ 3,ఖమ్మం :**రాజకీయాలు హీట్ ఎక్కుతున్నాయి. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. ఓ ఓడిపోయిన వ్యక్తికి కూడా ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిని చేసిన ఘనత సీఎం కేసీఆర్ ది అని అన్నారు. తమది గెలిచినా ఖమ్మమే.. ఓడిపోయినా ఖమ్మమేనని స్పష్టం చేశారు. కానీ కొందరు అలా కాదని.. ఒకసారి ఖమ్మం వైపు చూసి, మరోసారి పాలేరు వైపు పోదామనే ఆలోచనలో ఉన్నారని.. కానీ, తమది అలాంటి ఆలోచన కాదన్నారు.ఆదివారం ఖమ్మం నగరం నెహ్రూ నగర్ నందు ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని, మాట్లాడారు. తాను ఇక్కడి భూమి పుత్రుడిని, మరోసారి ఆశీర్వదించండి అని కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఒక్కసారి ఖమ్మంకు మంత్రి పదవి వచ్చినందుకే ఇంత అభివృద్ధి చేసుకున్నామని.. మళ్లీ గెలిపిస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు.కొందరికి కడుపు నొప్పి వస్తే, అందరికీ కడుపు నొప్పి రావాలని భావిస్తున్నారని విమర్శించారు. అది వారి స్వార్థ రాజకీయాల కోసం జిల్లాను బలి పెడదామనుకుంటే అందుకు ఖమ్మం జిల్లా ప్రజలు సిద్ధంగా లేరన్నారు. సమయానుకూలంగా అందరికి అవకాశాలు రావాలని అనుకోవాలని తెలిపారు. యువకులు రాజకీయాల్లోకి రావాలంటే తమకు అవకాశం ఇస్తేనే వస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ కూడా ఇంకొక తరాన్ని తయారు చేసుకోవాలన్నారు.కొందరికి ఒక్కసారి అవకాశం ఇస్తే దానిని సరిగ్గా సద్వినియోగం చేసుకోలేకపోయారని విమర్శించారు. ఖమ్మం అభివృద్ధిలో ముందుందని దానిని వెనుకకు నెట్టాలని కొందరు కలలు కంటున్నారని పేర్కొన్నారు. రూమర్స్, గోబెల్ ప్రచారాల ద్వారా మనల్ని ఆగం చేయాలని చూస్తున్నారని వారి పట్ల తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని స్పష్టం చేశారు.

# త్వరలో కర్ణాటకలో ఆపరేషన్ కమలం

### - బిజెపి ఎమ్మెల్యే కె.ఎస్. ఈశ్వరప్ప



**టీ మీడియా, సెప్టెంబర్ 3,బెంగళూరు :** కర్ణాటకలో త్వరలో ఆపరేషన్ కమలం ప్రారంభం కానుందని బిజెపి నేత కె.ఎస్. ఈశ్వరప్ప ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలకు తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండదని అన్నారు. సగం మంది బిజెపి ఎమ్మెల్యేలు తమ పార్టీలో చేరతారని కాంగ్రెస్ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోందని.. అయితే ఇప్పటి వరకు ఒక్క ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్‌లోకి వెళ్లలేదని అన్నారు. కర్ణాటకలో ఆపరేషన్ కమలం ప్రారంభమవుతుందని వందశాతం హామీ ఇవ్వగలనని స్పష్టం చేశారు.దేశంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదని, 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆ పార్టీ ఏ రాష్ట్రంలోనూ అధికారంలో ఉండదని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల మధ్య సఖ్యత లేదని.. 17 మంది ఎమ్మెల్యేలు బిజెపిని సంప్రదించారని అన్నారు. పార్టీ అధిష్టానం పట్ల ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని.. దానిని సరిదిద్దేందుకు యత్నిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ కూడా అంగీకరించారని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు, డి.కె. శివకుమార్‌లకు పలు అంశాలపై విభేదాలు ఉన్నాయని అన్నారు.

# మంత్రికి ఘన స్వాగతం పలికిన

### - జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

### బారాస నాయకులు



**టీ మీడియా, సెప్టెంబర్ 3, వనపర్తి బ్యూరో :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అమెరికా పర్యటన తెలంగాణ రైతాంగానికి మేలు చేస్తుంది.తెలంగాణ రైతాంగం ఉన్నతస్థాయికి ఎదగాలి బారాస జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అమెరికాలోని అయోవ, దేమోయిన్ నగరం రాష్ట్రంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని సందర్శించి వ్యవసాయ లో అనేక మెలకువలను గురించి తెలుసుకొని వనపర్తికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా బారసాధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ భరోసా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో మన ప్రాంతానికి తగినట్లు రైతాంగానికి ఉన్న చిన్న కమతాలకు అవసరమైన సాంకేతిక పనిముట్లు అందుబాటులోకి రావాలి. వ్యవసాయరంగంలో కూలీల కొరతను అధిగమించేందుకు వ్యవసాయ యాంత్రీకరణనే పరిష్కారం అని ముఖ్యమంత్రి కేసీఆర్ సూచన మేరకు కృషిచేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి ప్రయత్నాలు ఫలించాలి. భవిష్యత్ తరానికి నాణ్యమైన ఆహారం, వ్యవసాయ రంగానికి నూతన సాంకేతికత, భూమి ఆరోగ్యం కాపాడేందుకు అమెరికా సంస్థల సహకారం ఉపయోగపడాలి. దీనికోసం అమెరికాలో పర్యటించి వచ్చిన మంత్రి నిరంజన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి వారి పర్యటన ఫలాలు తెలంగాణ రైతాంగానికి వీలైనంత త్వరగా అందాలని ఆకాంక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వుంగ్లం తిరుమల్, మైనార్టీ అధ్యక్షులు జోహాబ్, గంధం చింటూ, కార్తీక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలి

### - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు



**టీ మీడియా, సెప్టెంబర్ 3, బోనకల్లు:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఒకటో 1 నుంచి 7 తారీఖు వరకు నిరసన కార్యక్రమాలు చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మండల వ్యాప్తంగా ఆందోళన చేయనున్నట్లు పార్టీ రాష్ట్ర కమిటీ కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు.స్థానిక తెలంగాణ రైతంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో ఆదివారం సిపిఎం మండల నాయకులు బంధం శ్రీనివాసరావు, అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొన్నం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని సాధారణ ప్రజల నడ్డి విరిచే విధంగా ఉన్నాయని, పెట్రోల్,డీజిల్, పప్పులు, ఉప్పు,పంచదార, నూనెలు,కూరగాయలు,పండ్లు, ప్రజలు రోజు వాడుకునే వస్తువుల ధరలన్నీ పెరిగాయని ఈ ధరల పెరుగుదల వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అందుకే పెరిగే ధరలు వెంటనే తగ్గించాలని సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేశారు.ఈ ధరలతో పాటుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని,ఇచ్చిన హామీల అమలు కోసం వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేయాలని అని సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ. కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ వారం రోజులు పాటు మండల వ్యాప్తంగా ఆందోళన చేయనట్లు ,ఈ ఆందోళన కార్యక్రమాల్లో కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ లు కొమ్ము శ్రీనివాసరావు, చిట్టిమోదు నాగేశ్వరరావు,తుళ్లూరు రమేష్, దోప్ప కొరివి వీరభద్రం, కిలారు సురేష్,గుగులోతు పంతులు, నిమ్మల రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారులను సస్పెండ్ చేయాలి


### - ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్

### - మార్కపురి సూర్య డిమాండ్



**టీ మీడియా, సెప్టెంబర్ 3, గోదావరిఖని :** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో 24 గంటలు అక్రమంగా బెల్ట్ షాపులు నడుస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో పడి వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కపురి సూర్య ఆదివారం ఆరోపించారు. పారిశ్రామిక ప్రాంతంలో అనేకమంది కష్టజీవులు, యువకులు కార్మికు లను మద్యానికి బలి చేస్తున్న బెల్టు షాపులను సీజ్ చేయాలని అన్నారు. ఎక్సైజ్ అధికారి ఈ ప్రాంతంలో ఉన్న బెల్ట్ షాపులపై సరైన తనిఖీలకు ప్రాధాన్యత ఇవ్వకుండా వారిచ్చేటటువంటి మామూళ్లకు ఆశపడి గల్లీలలో నివసిస్తున్న ప్రజలను ముఖ్యంగా మహిళలను విద్యార్థి యువతను రాత్రిపూట మద్యం మత్తులో తాగి అనేక అసాంఘిక కార్యక్రమాలు కు పరోక్షంగా కారణమవుతున్నారు.పారిశ్రామిక ప్రాంతంలో రాత్రి పది గంటల నుండి తెల్లవారుజాము వరకు విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ వైన్స్ ను తలపించే విధంగా బెల్టు షాపులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాలతో పాటుగా సామాజిక భద్రతకు భంగం కలిగించే విధంగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. గోదావరిఖని ప్రాంతంలో లెనిన్ నగర్ శ్రీనివాస థియేటర్ దగ్గరలో సీతానగర్ మార్కండేయ కాలనీ తో పాటు చాలా ప్రాంతాల్లో 24 గంటలు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. పారిశ్రామిక ప్రాంతంలో విచ్చలవిడిగా నడుస్తున్న బెల్టు షాపులను ఎక్సైజ్ అధికారులు వెంటనే అరికట్టాలని, లేని పక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

## మాంగళ్యం సాక్షిగా ఒక్కటైన జంట



**టీ మీడియా, సెప్టెంబర్ 3, పెద్దమందడి :** పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో న్యూ ఎస్సీ కాలనీలో దయ్యాల హేమంత్ మానస వివాహ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. వెల్టూరు గ్రామానికి చెందిన కర్నె నాగన్న కుమార్తె మానసతో వివాహం జరిగింది. ఇట్టి వివాహానికి హేమంత్ తల్లిదండ్రులు దయ్యాల నాగన్న w/o నాగమణి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇట్టి వివాహ వేడుకలో బంధుమిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు కుల పెద్దలు పలువురు గ్రామస్తులు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వివాహానికి విచ్చేసి, నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు అని హేమంత్ మానస వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా బోనాల పండుగ




**టీ మీడియా, సెప్టెంబర్ 3, నడిగూడెం :** మండలంలోని వల్లాపురం గ్రామంలో ముత్యాలమ్మ బోనాల పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు ఎత్తుకొని గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరి ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకొని బోనాలు చెల్లించుకొని తమ మొక్కను తీర్చుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అన్ని పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి



**టీ మీడియా, సెప్టెంబర్ 3, ఓదెల :** పెద్దపల్లి జిల్లా,ఓదెల మండలం, జీలకుంట గ్రామం లో విషాదఛాయలు అలుముకున్నాయి, గ్రామానికి చెందిన,కంది వంశీ రెడ్డి వయస్సు (23)తండ్రి పేరు సమ్మిరెడ్డి వ్యవసాయం చేస్తూ జీవిస్తున్న కుటుంబం, తల్లిదండ్రులతో గొడవపడి జీవితంపై విరక్తి చెంది తేదీ రెండవ తారీకు సెప్టెంబర్ రోజున పురుగుల మందు తాగగా అతని తల్లిదండ్రులు సుల్తానాబాద్ ప్రభుత్వ పత్రికి తరలించగా అక్కడి నుంచి కరీంనగర్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ఉదయం తుది శ్వాస విడిచాడు,అని అతని తండ్రి కంది సమ్మిరెడ్డి, తెలిపారు సమ్మిరెడ్డ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్ ఐ ఎన్ శ్రీధర్ తెలిపరు.

## హైదరాబాద్ తరలివెళ్లిన పద్మశాలి నాయకులు



**టీ మీడియా, సెప్టెంబర్ 3, జన్నారం:** మండలంలోని పద్మశాలి మండల అధ్యక్షుడు గంగయ్య ఆధ్వర్యంలో పద్మశాలి బంధువులందరూ ఆదివారం రోజున హైదరాబాదులోని సరూర్నగర్ స్టేడియంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే పద్మశాలి శంఖారావ సభకు పద్మశాలి సంఘం నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గంగయ్య మాట్లాడుతూ మండలం నుండి 40 మంది వెళు తున్నామని, అంతేకాకుండా పద్మశాలీలు ఐక్యంగా ఉండి తమ సత్తా చాటిదేనే హక్కులు సాధించుకుంటామని అందరూ ఐక్యంగా ఉండి మన బలాన్ని చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్పల్లి సత్యం, సారంగపాణి ,భాస్కర్ ,వీరయ్య, కృష్ణ, సత్యం, రాజన్న, తిరుపతి, మల్లేశం, నీలేష్, లచ్చన్న, రమేష్, శంకరయ్య, రాజు ,శ్రీనివాస్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## యు.టి.ఎఫ్.ఆంధ్ర, తెలంగాణ ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనం



**టీ మీడియా, సెప్టెంబర్ 3, చింతూరు :** ఆదివారం యు.టి.ఎఫ్.భవన్ చింతూరు లో జిల్లా కార్యదర్శి పండా.కిష్టయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన యు.టి.ఎఫ్. ఆంధ్ర, తెలంగాణ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం లో ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ.జి.నాగమలేశ్వరరావు, ఖమ్మం జిల్లా పూర్వ అధ్యక్షులు బి.నరసింహారావు, పూర్వ ఐక్య ఉపాధ్యాయ పత్రిక సంపాదకులు జి.గోపాలకృష్ణ గారు మరియు విలీన మండలాల అధ్యక్ష/ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం లో ఆంధ్ర/తెలంగాణ రాష్ట్రాల విభజన అనంతరం రెండు రాష్ట్రాల్లోనూ విద్యావిధానంలో వచ్చిన మార్పులు, చేర్పులు మరియు విద్యా విధానం లో అమలు జరుగుతున్న ప్రపంచీకరణ విధానాలు గురించి అలాగే రెండు రాష్ట్రాల్లోనూ అమలు జరుగుతున్న సిపిఎస్ విధానం గురించి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో జి.పి.ఎస్.ను బలవంతంగా అమలు చేయాలని జరుగుతున్న పరిణామాలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కూనవరం అధ్యక్ష/ప్ర.కా.ఎ.నాగేశ్వరరావు, పి.కన్నారావు, చింతూరు అధ్యక్షులు బి.ముత్తయ్య , సబ్ కమిటీ సభ్యులు యం.వెంకటనారాయణ ,వి.ఆర్.పురం.మండల కార్యదర్శి యన్.జగదీష్, రామకృష్ణ, వాసు,యం.రాంబాబు,సినియార్ ఉపాధ్యాయులు దూలయ్య గారు పాల్గొన్నారు.

టి-మీడియా



## ఈ విలువైన భూమి కింద మరో భూమి మాకు ఇవ్వండి

### - రైతులు ఆవేదన



**టీ మీడియా, సెప్టెంబర్ 3, బోనకల్లు:** బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో నాగపూర్ టు అమరావతి నేషనల్ హైవే కు సంబంధించి మండల తాసిల్దార్ బోనకల్ మరియు నేషనల్ హైవే అధికారులు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా సిపిఎం పార్టీ నాయకులు పాపినేని రామ నరసయ్య మాట్లాడుతూ..మా విలువైన భూములు ఇవ్వడానికి మేము సిద్ధంగా లేము.ఈ విలువైన భూమి కింద మరో భూమి మాకు ఇవ్వండి.లేకపోతే సరియైన నష్టపరిహారం ఇవ్వండి.సరియైన నష్ట పరిహారం ఇవ్వకుండా నేషనల్ హైవే అధికారులు ఎట్టి పరిస్థితుల్లో మా భూముల్లోకి రావద్దు అని నినాదాలు చేస్తూ నిరసన తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం,తూటికుంట్ల సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ, గ్రామ కాంగ్రెస్ నాయకులు తుల్లురి లక్ష్మీ నరసయ్య,మండల నాయకులు వేమూరి ప్రసాద్,తెలుగుదేశం పార్టీ నాయకులు పాపినేని వెంకటయ్య.మరియు హైవే బాధిత రైతులు అందరూ పాల్గొనడం జరిగింది.

## యలమంచిలి కుటుంబానికి నామ పరామర్శ



**టి మీడియా, సెప్టెంబర్ 3,ఖమ్మం:** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా గుట్టల బజార్ లో ఇటీవల మృతి చెందిన డాక్టర్ రాధాకృష్ణ మూర్తి గారి ఇంటికెళ్లి వారి సతీమణి యలమంచిలి సరళాదేవి గారి చిత్ర పటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులు డాక్టర్ రవీంద్రనాథ్, డాక్టర్ రామ కోటేశ్వరరావు, డాక్టర్ నాగమణి, డాక్టర్ రమాదేవి తదితరులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.సరలాదేవి గారి ఆత్మకు శాంతి కలగాలని నామ దైవాన్ని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, తాళ్లూరి శ్రీనివాసరావు, నామ సేవా సమితి నుంచి రేగళ్ల కృష్ణ ప్రసాద్, మునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

## గుడుంబా స్తావరాలపై ఎస్సై మెరుపు దాడి



**టీ మీడియా, సెప్టెంబర్ 3, వెంకటాపురం:** ములుగు జిల్లా వెంకటాపురంమండలంలో ఆదివారం ఉదయం సమయంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీరభద్రారం గ్రామ సమీపంలోని అడవి ప్రాంతంలో వెంకటాపురం పోలీసు వారు , వెంకటాపురం సిఆర్పిఎఫ్ పార్టీ సంయుక్తంగా గుడుంబా తయారు స్థావరాలపై దాడులు నిర్వహించారు. సుమారు 2000 లీటర్ల పానకం , గుడుంబా తయారీకి ఉపయోగించే వస్తువులను ధ్వంసం చేసారు , ఎస్సై ఆర్ అశోక్ మాట్లాడుతూ.. ముఖ్యంగా వీరభద్రారం గ్రామ ప్రజలకు తెలియజేయునది ఎవరు కూడా గుడుంబా తయారుచేసి చట్ట ప్రకారం కేసులకు గురై వారి యొక్క భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని తెలియపరిచారు. మండల ప్రజలకు మీ ప్రాంతంలో ఎవరైనా గుడుంబా తయారుచేసిన గుడుంబా అమ్మిన వారి విషయాలను యువత మాకు తెలియపరచవలసిందిగా కోరేరు గుడుంబా తయారీ దారుల వివరాలు తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును. అనీ తెలిపారు వెంకటాపురం పోలీస్ వారి ఫోన్ నెంబర్స్ , సర్కిల్ ఇన్స్పెక్టర్ 8712670114 ఎస్ హెచ్ ఓ 8712670098 పిఎస్ వెంకటాపురం 8712670099 వాట్సాప్ నెంబర్ కూడా పత్రికాముఖంగా తెలియజేశారు.

## విధి నిర్వహణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టిన జూనియర్ లైన్‌మెన్



**టి మీడియా, సెప్టెంబర్ 3,కరీంనగర్ :** జూనియర్ లైన్‌మెన్ తన ప్రాణాలను ఫణంగా పెట్టి.. గ్రామానికి కరెంట్‌ను పునరుద్ధరించాడు. చెరువులో మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం వరకు ఈదుకుంటూ వెళ్లి.. డిస్క్ మార్చి గ్రామానికి విద్యుత్‌ను అందించారు. జూనియర్ లైన్‌మెన్‌పై విద్యుత్ అధికారులు, గ్రామస్తులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.వివరాల్లోకి వెళ్తే.. హుజురాబాద్ డివిజన్‌లోని రాజపల్లి 33/11కేవీ సబ్ స్టేషన్ నుంచి చెల్పూరుకు 11 కేవీ ఎక్స్ ప్రెస్ ఫీడర్ లైన్ స్థానికంగా ఉన్న చెరువులో నుంచి వెళుతుంది. ఆదివారం ఉదయం చెరువులో ఉన్న ఒక స్తంభంపై 11కేవీ లైన్ బ్రేక్ డౌన్ అయి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చెల్పూరు జేఎల్ఎం వెంకటేశ్వర్లు, ఏఎల్ఎం పరుశురాం, లైన్ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్య చెరువులోకి ఈత కొట్టుకుంటూ వెళ్లి లైన్‌కు మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.చెరువులో ఉన్న విద్యుత్ స్తంభం వద్దకు ఈత కొడుతూ వెళ్లి సరఫరాను పునరుద్ధరించిన సిబ్బందిని ఎస్ఈ గంగాధర్, అధికారులు అభినందించారు. బ్రేక్ డౌన్‌ను సరి చేసేందుకు విద్యుత్ సిబ్బంది చెరువులోకి వెళ్లి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి తిరిగి బయటకు వచ్చే వరకు తీసిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది.

## ఘనంగా వంగవీటి రాధా నిశ్చితార్థం



**టీ మీడియా, సెప్టెంబం 3,నరసాపురం:** టిడిపి నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ(రాధా) నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మున్సిపల్ మాజీ ఛైర్ పర్సన్ జక్కం అమ్మానీ, బాబ్జీ దంపతుల ద్వితీయ కుమార్తె పుష్పవల్లితో రాధా నిశ్చితార్థ వేడుక ఆదివారం నరసాపురంలో జరిగింది. అక్టోబరు 22వ తేదీ సాయంత్రం 7గంటలకు వీరి వివాహం జరిపించేందుకు ముహూర్తం నిర్ణయించారు. నిశ్చితార్థ వేడుకకు ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బరాయుడు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, జనసేన పార్టీ నరసాపురం ఇన్‌ఛార్జి బమ్మిడి నాయకర్‌తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.

# అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

### - అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం



**టీ మీడియా, సెప్టెంబరు 3, బోనకల్లు:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విగ్రహం ఏర్పాటు నిర్వహణ సాధన కమిటీ ఆధ్వర్యంలో గోవిందాపురం గ్రామంలో ఆదివారం అఖిలపక్ష రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం కమిటీ సభ్యులు జెట్టం కిరణ్,అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం నాయకులు మాదినేని వీరభద్రం, కారంగుల చంద్రయ్య,మాట్లాడుతూ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం మా వంతు సహకారం సహాయం అందిస్తామని మీరు చేస్తున్న కార్యక్రమానికి మా పార్టీ ఎప్పుడు మద్దతుగా ఉంటుందని గ్రామ కంఠం భూమిలో విగ్రహం ఏర్పాటుకు నాకు ఎటువంటి అభ్యంతరం లేదని మద్దతు తెలియజేసి మాట్లాడినారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు యం గిరి,మాట్లాడుతూ.. ప్రభుత్వ గ్రామ కంఠస్థలంలో విగ్రహం ఏర్పాటు చేయటానికి మా పార్టీ తరఫున ఎల్లవేళలా అండగా ఉంటామని అవసరమైతే ప్రజా ఉద్యమానికి సిద్ధంగా ఉంటామని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాట కోసం స్థలం కేటాయించాలని అధికారులు ఆర్ ఐ లక్ష్మణ్ మాట్లాడుతూ రెవెన్యూ పరిధిలో లేదని గ్రామ కంఠంలో ఉన్నదని సర్వేరు అధికారులు తెలియజేశారు. తక్షణమే పై అధికారులు కలగజేసుకొని సమస్యను పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.వైఎస్ఆర్ టిపి బోనకల్ మండల అధ్యక్షుడు ఇరుగు జ్ఞానేశ్ మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన రచించిన రాజ్యాంగపరంగా నడుస్తున్న మనం నేడు ఆయన విగ్రహం పెట్టడానికి ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలం అడిగితే ఇంతవరకు ప్రభుత్వం స్పందించకపోవడం సరైనది కాదని లేనియెడల ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు.ఆమ్ ఆద్మీ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జి గంధం పుల్లయ్య మాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అవమానం జరిగితే సహించేది లేదని తక్షణమే గ్రామకంఠ భూమిని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కుల వివక్షత పోరాట సమితి మండల నాయకులు మంద సత్యానందం మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కోసం జరిగే ఉద్యమంలో అందరు ఐక్యంగా ఉండి మన హక్కుల్ని సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు ముత్తారపు సందీప్ గడ్డిపర్తి నరేష్ మంద సతీష్ ఏసుపోగు సురేష్, కుల పెద్దలు ఇరుగు రమేష్ గడ్డిపర్తి బాబు, టిఆర్ఎస్ గ్రామ నాయకులు జట్టెం వీరబాబు, ఇరుగు నవిన్,కొత్తపల్లి రమేష్, మల్లేష్, రాజకుమార్ వల్ల రాజ్, కొరివి,ఆదాం,రవి పాపయ్య, పాపగంటి రఘు, ఆదూరి ప్రేమ కుమార్, మంద సందీప్, కొమ్ము కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు కొత్త రైల్వే ప్రాజెక్టులు

మొదటిపేజీ తరువాయి..

వికారాబాద్ - కృష్ణ మధ్య కొత్త లైన్.. ఇది తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలైన పరిగి, కొడంగల్, హుస్నాబాద్, దౌల్తాబాద్, మక్తల్, నారాయణ్ పేట వంటి ప్రాంతాలను కలుపుతుంది. వికారాబాద్, తాండూరు ప్రాంతం నుంచి ప్రజారవాణాకు మరియు సిమెంట్ క్లస్టర్ కోసం సరుకు రవాణాకు ఎంతో ఉపయోగపడుతుంది. హుబ్లీ, కొల్హాపూర్ (మహాలక్ష్మి ఆలయం), గోవా వెళ్లేందుకు సులభమైన మార్గం. ఈ ప్రాజెక్టు పొడవు: 122 కి.మీ. అంచనా వ్యయం సుమారు: రూ.2196 కోట్లు.మరో అతిముఖ్యమైన ప్రాజెక్టు.. ఔటర్ రింగ్ రైల్ ప్రాజెక్టు (%ా==%). తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఇదొక గేమ్ చేంజర్ ప్రతిపాదిత రీజనల్ రింగ్ రోడ్డు (%===%) చుట్టూ ఏర్పాటుచేయనున్న రైల్ ప్రాజెక్టు ఇది. వికారాబాద్, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల మీదుగా 40% తెలంగాణ ప్రాంతంలో విస్తరించే ఈ ప్రాజెక్టు.. ద్వారా వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, అక్కన్నపేట, సిద్దిపేట, గజ్వేల్, యాదాద్రి, భువనగిరి, రామన్నపేట, చిట్యాల, నారాయణపూర్, షాద్‌నగర్, షాబాద్ వంటి ముఖ్యమైన పట్టణాలు అనుసంధానం చేస్తూ.. ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రతిష్టాత్మకంగా చేపట్టబడుతోంది. రీజనల్ రింగ్ రోడ్డులో అభివృద్ధి చెందే అవకాశం ఉన్న కొత్త శాటిలైట్ టౌన్‌షిప్‌లు, వాణిజ్య ప్రాంతాలు, ఐటీ జోన్లు, పారిశ్రామిక జోన్‌లకు ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది. ఈ ప్రాజెక్టు పొడవు: 564 కి.మీ, అంచనా వ్యయం సుమారు: రూ.12,408 కోట్లు.ఎంఎంటీఎస్ %--% ఫేజ్ 2.. ఘట్‌కేసర్ నుంచి యాదాద్రి వరకు కొనసాగింపు. యాదాద్రిని ఎంఎంటీఎస్ తో అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వం చాలా కాలంగా ఆలోచిస్తోంది. కానీ దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి కనీస సహకారం అందడం లేదు. దీంతో ఈసారి.. వీటన్నింటినీ పక్కనపెట్టి వందశాతం కేంద్ర ప్రభుత్వమే అన్నీ ఖర్చులు భరిస్తూ ఈ మార్గాన్ని పూర్తిచేయాలని నిశ్చయించింది. దీంతోపాటుగా ఘట్ కేసర్ నుంచి వంగపల్లి వరకు ఫోర్ లైన్ పనులు కూడా ఈ ప్రాజెక్టులో భాగంగా జరగనున్నాయి.

ఈ మార్గంలో పెరుగుతున్న రాజధానికి ప్రయాణీకుల రద్దీని తట్టుకోవడంతోపాటు యాదాద్రికి వెళ్లే భక్తులకు ఈ మార్గం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ మార్గం పొడవు: 40 కి.మీ, అంచనా వ్యయం సుమారుగా.. రూ.980 కోట్లు.కీలకమైన ప్రాజెక్టు మణుగూరు-రామగుండం లైన్ . భూపాలపల్లి ప్రాంతంలోని సింగరేణి గనులను.. ఛత్తీస్‌గఢ్, ఒడిశాలోని గనులతో అనుసంధానం చేసే రైల్వే లైన్ ఇది.

దీంతోపాటుగా ఇటీవలే యునెస్కో వారసత్వ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి అనుసంధానమయ్యే ఈ లైన్.. సందర్శకులు/పర్యాటకుల కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. గిరిజన ప్రాంతాలను ఢిల్లీకి అనుసంధానం చేస్తుంది. లైన్ పొడవు: 200 కి.మీ, సుమారు ఖర్చు: రూ.3,600 కోట్లు. డోర్నకల్ %--% మిర్యాలగూడ మధ్య కొత్త లైన్. ఈ కొత్త లైన్ నేలకొండపల్లి, కోదాడ, హుజూర్‌నగర్ వంటి ముఖ్యమైన పట్టణాలను కలుపుతుంది. దీంతోపాటుగా ఆయా ప్రాంతాల ప్రజలకు హైదరాబాద్, విజయవాడ, చెన్నై, ఢిల్లీలకు కనెక్టివిటీ పెరుగుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పరిసర ప్రాంతాల పారాబాయిల్డ్ రైస్ మిల్లుల నుంచి దేశంలోని ఇతర ప్రాంతాలకు ఈ రైల్వే లైన్ కీలకం కానుంది. పొడవు: 120 కి.మీ. సుమారు ఖర్చు: రూ.2,160 కోట్లు.

భద్రాచలం (పాండురంగాపురం) %--% మల్కన్‌గిరి (జునాగడ్) న్యూ లైన్. శ్రీరామచంద్రుడు కొలువైన ఆధ్యాత్మిక కేంద్రం, దక్షిణ అయోధ్యగా పిలుచుకునే భద్రాచలం పట్టణానికి ఇంతవరకు నేరుగా రైల్ కనెక్టివిటీ లేదు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆ చిరకాల ఆకాంక్ష కూడా నెరవేరనుంది. హైదరాబాద్, ఢిల్లీ %--% చెన్నై ప్రధాన రైల్వే లైన్ కు ఈ ప్రాజెక్టు కనెక్ట్ అవుతుంది. దీంతోపాటుగా ఒడిశా, తెలంగాణలోని గనులకు.. కాకినాడ పోర్ట్ తో అనుసంధానం చేస్తుంది. పొడవు: 186 కి.మీ, అంచనా వ్యయం సుమారు: రూ.3,592 కోట్లు.

తాండూరు సిమెంట్ క్లస్టర్ %--% జహీరాబాద్ న్యూ లైన్. ఈ లైను కారణంగా తాండూరు, వికారాబాద్, జహీరాబాద్ మధ్య 65 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఈ ప్రాజెక్టు వల్ల.. సికింద్రాబాద్, వాడి మధ్యలో.. సిమెంట్ క్లస్టర్ నుంచి సరుకును పుణే, ముంబై లకు తరలించేందుకు మార్గం సుగమం అవుతుంది. దీని ద్వారా.. వికారాబాద్, తాండూరు సెక్టార్‌లో ప్రస్తుతమున్న 12 మిలియన్ టన్నుల సిమెంట్ ఉత్పత్తి సమీప భవిష్యత్తులో 25 మిలియన్ టన్నులకు చేరుకునేందుకు వీలుపడుతుంది. 75 కి.మీ లైన్ పొడవుతో అంచనా వ్యయం సుమారు రూ. 1,350 కోట్లు. దీంతోపాటుగా ఆదిలాబాద్, మహారాష్ట్రలోని గడ్-చందూర్ ప్రాంత్రం అనుసంధానత కారణంగా.. ఆదిలాబాద్ పరిసర ప్రాంతమైన గడ్-చందూర్ ప్రాంతంలోని బొగ్గును పర్లి, హెూటగీ, కూడగి పవర్ ప్లాంట్ లను తరలించేందుకు వీలవుతుంది. 71 కి.మీల ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం సుమారు: రూ.1,278 కోట్లు.

తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని గనులను, పారిశ్రామిక ప్రాంతాలను అనుసంధానించే 180 కిలోమీటర్ల కొత్తగూడెం %-- హుట్గి - కిరండోల్ కొత్త లైన్ కోసం.. రూ. 3,240 కోట్లను కేంద్రం వెచ్చించనుంది. ఉత్తర తెలంగాణ, మహారాష్ట్రలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన పంఢరిపూర్, పర్లిలకు అనుసంధానించే బోధన్ -లాతూర్ మధ్య కొత్త లైన్ కోసం (135 కిలోమీటర్లు) రూ. 2,430 కోట్లతో అంచనాలను సిద్ధం చేస్తోంది రైల్వే శాఖ. ఈ మెగా ప్రాజెక్టులన్నింటికీ.. ఫైనల్ లొకేషన్ సర్వే (**FLS**) చేయడానికి భారత ప్రధాని అంగీకరించి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ **FLS**కు రైల్వే శాఖ నిధులు కూడా మంజూరు చేసింది.

ఇవి కాకుండా డబ్లింగ్ లైన్ ప్రాజెక్టులు..
715 కోట్లతో డోర్నకల్ - భద్రాచలం రోడ్
1,157 కోట్లతో మోటుమారి - విష్ణుపురం
2,314 కోట్లతో నిజామాబాద్ - పెద్దపల్లి
3,484 కోట్లతో వికారాబాద్ - పర్లి వైద్యనాథ్
273 కోట్లతో మౌలాలీ- సనత్ నగర్ మధ్య
2,379 కోట్లతో.. ముద్-ఖేడ్ - ఆదిలాబాద్ - పిపంల్ కుట్ట మధ్య డబ్లింగ్ లైన్ల నిర్మాణం కానుంది
ట్రిప్లింగ్ లైన్లు..
1,352 కోట్లతో డోర్నకల్ -మణుగూరు వయా కొత్తగూడెం
1,118 కోట్లతో సికింద్రాబాద్ - కాజీపేట
2,379 కోట్లతో సికింద్రాబాద్ - వాడి ట్రిప్లింగ్ లైన్లు రానున్నాయి.
క్వాడ్రప్లింగ్ లైన్లు..
1,560 కోట్లతో కాజీపేట - సికింద్రాబాద్
3,042 కోట్లతో కాజీపేట - బల్లార్షా
2,860 కోట్లతో కాజీపేట - విజయవాడ
2,522 కోట్లతో సికింద్రాబాద్ - వాడి మధ్య క్వాడ్రప్లింగ్ లైన్ల నిర్మాణం జరగనుంది.

డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ (4 లైన్లు) ప్రాజెక్టులను మినహాయిస్తే.. కొత్తగా వచ్చిన రైల్వే లైన్ల కారణంగా.. తెలంగాణలో ఇంతవరకు రైల్వే కనెక్టివిటీ లేని నియోజకవర్గాలు, ప్రధాన పట్టణాలు.. ఒక్క మాటలో చెప్పాలంటే.. దాదాపు లక్ష జనాభా దాటిన పట్టణాలు, నగరాలతో ఈ కొత్త ప్రాజెక్టుల ద్వారా అనుసంధానం కానున్నాయి.

ఇది కచ్చితంగా తెలంగాణలో అభివృద్ధికి కొత్త బాటలు వేయనుంది. కనెక్టివిటీ పెరగనున్న నియోజకవర్గాలు ఆదిలాబాద్, బోథ్, నిర్మల్, ఆర్మూర్, బోధన్, బాన్సువాడ, సంగారెడ్డి, పటాన్‌చెరు, కొరుట్ల, జగిత్యాల్, కరీంనగర్, రామగుండంతోపాటు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లోని పలు నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాలకు రైలు అనుసంధాన పెరగనుంది.

## ప్రేమోన్మాది ఘాతుకం

### - తమ్ముడు బలి,చావు బతుకులో అక్క



**టి మీడియా, సెప్టెంబర్ 3,హైదరాబాద్:** ఎల్బీ నగర్ లో ప్రేమోన్మాది ఘాతుకానికి పాల్పడ్డాడు. ఆర్టీసీ కాలనీలో అక్క, తమ్ముడిపై శివకుమార్ కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ తమ్ముడు చింటూ చికిత్స పొందుతూ చనిపోయాడు. అక్క సంఘవి పరిస్థితి విషమంగా ఉంది. కామినేని ఆసుపత్రిలో సంఘవికి చికిత్స అందిస్తున్నారు. దాడికి పాల్పడ్డ నిందితుడిని బంధించిన స్థానికులు పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నాడు.షాద్ నగర్ కి చెందిన సంఘవి, పృథ్వీ అలియాస్ చింటూ అక్క, తమ్ముళ్లు. ఎల్బీనగర్ లోని ఆర్టీసీ కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. సంఘవి హెూమియోపతి ఫోర్త్ ఇయర్ చదువుతోంది. చింటూ బీటెక్ పూర్తి చేసి జాబ్ కోసం ప్రయత్నం చేస్తున్నాడు. రామంతాపూర్ కి చెందిన శివకుమార్.. సంఘవిని ప్రేమించాడు. ఆ విషయం మాట్లాడేందుకు శివకుమార్ సంఘవి ఇంటికి వెళ్లాడు. ఇదే సమయంలోనే శివకుమార్, సంఘవి, ఆమె తమ్ముడు చింటూ మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో శివకుమార్ కత్తితో సంఘవి, చింటూపై దాడి చేశాడు. అరుపులు విన్న స్థానికులు నిందితుడు శివకుమార్ ని రూమ్ లో బంధించి పోలీసులకు సమాచారం ఇచ్చారు

## తుమ్మలను కలసిన తాటి



**టి మీడియా, సెప్టెంబర్ 3,అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేటలోని గుండుగులపల్లి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వగృహంలో ఆదివారం అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే ,టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు కలిశారు . తుమ్మలను కాంగ్రెస్ లోకి ఆహ్వానించినట్లు , భవిష్యత్తులో కలసి పని చేద్దాం అని తాటి వివరించినట్లు తెలిసింది .

## జమిలి ఎన్నికలంటే రాష్ట్రాలపై దాడి చేయడమే

### - రాహుల్ గాంధీ





**టి మీడియా, సెప్టెంబర్ 3,న్యూఢిల్లీ :** జమిలి ఎన్నికల ప్రతిపాదనపై కాంగ్రెస్ అగ్రనేత, ఆ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. ఒక దేశం, ఒకే ఎన్నిక అంటే అది రాష్ట్రాలపై దాడిగా ఆయన అభివర్ణించారు. ఇండియా, అదే భారత్ అంటే రాష్ట్రాల సమాహారం..ఒక దేశం. ఒకే ఎన్నిక ఆలోచన అంటే అది ఐక్యత సహా అన్ని రాష్ట్రాలపై దాడి అని రాహుల్ ఆదివారం ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కమిటీలో రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేకు చోటు కల్పించకపోవడాన్ని రాహుల్ ఆక్షేపించారు. ఖర్గే స్థానంలో మాజీ విపక్ష నేత గులాం నబీ ఆజాద్‌ను ఈ కమిటీలో సభ్యుడిగా చేర్చారు.ఇంకా ఈ కమిటీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే, మాజీ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారి సభ్యులుగా ఉన్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలు, మున్సిపాల్టీలు, పంచాయతీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడాన్ని పరిశీలిస్తూ సాధ్యమైనంత త్వరలో నివేదిక సమర్పించాలని ఎనిమిది మంది సభ్యులతో కూడిన కమిటీని ప్రభుత్వం శనివారం నియమించింది.

# పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### - బిఎల్ఓలకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు

**టీ మీడియా, సెప్టెంబర్ 3, ముదిగొండ:** ఓటర్లకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ ముదిగొండ మండలం లో ముదిగొండ, మేడేపల్లి, యడవల్లి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఎన్ని ఫారాలు స్వీకరించారు అని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఎన్ని డూప్లికేట్ ఓటర్లు ఉన్నది, ఓటుకు ఫోన్ నెంబర్ ట్యాగ్ చేసింది, పోలింగ్ కేంద్ర పరిధిలో ఎంతమంది ఓటర్లు ఉన్నది, ఎంత మంది 18-19 వయస్సు గల ఓటర్లు ఉన్నది, ఓటరు నిష్పత్తిలో ఎంత మంది ఉండాల్సింది అడిగి తెలుసుకున్నారు. కేంద్ర పరిధిలో ఉంటున్న విఐపి, వివిఐపిలు ఓటర్ల జాబితాలో ఉన్నది లేనిది చూడాలన్నారు. సెక్టార్ అధికారులు తమ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల సందర్శన చేయాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్తను సేకరించే శానిటేషన్ వాహనాల ద్వారా స్పెషల్ క్యాంపేయిన్ డే ను గురించి ప్రజలకు తెలియజేసేలా వాయిస్ సందేశాన్ని ప్రచారం చేయాలన్నారు. స్పెషల్ క్యాంపేయిన్ డే లు నిర్వహించే చోట బ్యానర్లను ఏర్పాటు చేయాలని, ఓటరు జాబితాలో ఫోటో, ఇతర మార్పులు ఉన్నట్లయితే వాటిని ఫామ్-8 ద్వారా ఓటర్లతో నమోదు చేయించేలా బిఎల్ఓ లు చర్యలు చేపట్టాలని తెలిపారు. బిఎల్ఓ రిజిస్టర్, ఓటర్ల నమోదు పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. విఆర్ఏ లు బిఎల్ఓ లుగా ఉండి, ఇతర శాఖల్లో సర్దుబాటు అవగా, అట్టి వారి నుండి బిఎల్ఓ రిజిస్టర్లు, ఫారాలు క్రొత్త బిఎల్ఓ లకు అప్పగించేలా చర్యలు చేపట్టాలన్నారు. క్రొత్త బిఎల్ఓ లకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటుచేయాలన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికీ 18 సంవత్సరాలు నిండబోయే వారందరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి, పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓలు డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరల్ హార్డ్ కాపీ, అన్ని రకాల ఫారాలతో అందుబాటులో ఉంటారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం మేడిపల్లి, యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మన బడి పనుల ను పరిశీలించారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా ముదిగొండ తహసీల్దార్లు రామారావు,నాయబ్ తహసీల్దార్ కరుణాకర్,ఎంపీపీ సామినేని హరి ప్రసాద్ బిఎల్ఓ లు,అధికారులు తదితరులు వున్నారు.




# అధికారులు ఆలోచించండి

- పులిని చూసి నక్క వాత పెట్టుకొన్న చందంగా ఉంది
- గౌరవ ఎంపి కి ఇచ్చే గౌరవం ఇదేనా
- అగౌరవం వెనుక అవినీతి కోణం

**టి మీడియా, సెప్టెంబర్ 3,ఖమ్మం:** జిల్లా అధికారులు కొంతమంది పరిస్థితి పులిని చూసి నక్క వాత పెట్టు కొన్నట్లు గా ,విధి నిర్వహణలో వారి యాంత్రీకరణ పద్ధతి నీ తెలియ చేస్తోంది. ఈ అగౌరవం వెనుక,అవినీతి,నిర్లక్షం రెండు ఉన్నయి అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది .ఖమ్మం నుండి రెండు సార్లు ఎంపి అయిన,రెండు సార్లు ల లో మొదటి సారి పార్లమెంట్ పక్ష నాయకుడు గా,రెండవ సారి (ప్రస్తుతం)లోక్ సభ పక్ష నేత తాను అభ్యర్థి గా గెలిచిన రాజకీయ పార్టీ కి నేతృత్వం వహిస్తున్న,జాతీయ పార్టీల కు చెందిన జాతీయ స్థాయి ప్రజాప్రతినిధి అయిన నామ నాగేశ్వర రావు ఇంటి పెరు "నామ" కు బదులు "నామా"అంటూ శిలా పలకాలు, ఆహ్వానం ల పై ముద్రించడం ఖమ్మం మున్సిపల్ మొదలు.,ఇతర ప్రభుత్వ జిల్లా శాఖల కు చెంది న వాటి పై,చివరకు ఆగస్ట్ 15,జూన్2, జనవరి 26 లాంటి ముఖ్యమైన రోజులు ల కు చెందిన అహ్వానాల్లో ను ఇంటి పెరు తప్పుగా ప్రచురణ చేస్తూ ఘోర అవమానం కు పూను కొంటున్నారు. షోషల్ మీడియా లో ఫోటోలు,ఆహ్వానాలు వైరల్ అయ్యి అవి చూసిన వారు ఖమ్మం జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు కు ఇచ్చే గౌరవం ఇదేనా అనే జాతీయ స్థాయి లో చర్చ జరుగుతోంది. "నామా" ఇంటి పేరున ఖమ్మం జిల్లా లోనే కల్లూరు మండలం లో దళిత సామాజిక వర్గం కు చెందిన వారు ఉన్నరు.వారికి అవసరం అయినా కుల ధృవీకరణ లు మన జిల్లా యంత్రాంగం ఇస్తోంది. ఇప్పటికే వందల శిలాఫలకాలు ఆ,ఆహ్వానం పై తప్పుగా ముద్రణ చేసిన అధికారులు తప్పును సరి చేసుకోక పోగా ఆదివారం నగరం లో ఆవిష్కరణ చేసిన పలు శిలా పలకాలు పైన తపొగానే ముద్రణ చేయించారు.

**ఒక్కళ్ళ కే కాంట్రాక్టు**

శికాపలకాలు, ఆహ్వానాలు ముద్రణ వేర్వేరు చోట్ల అన్ని ప్రభుత్వ శాఖల వారు .ఏళ్ల తరబడి ఒక్కరి కే కాంట్రాక్టు ఇచ్చి చేయిస్తున్న రు. ఆ కాంట్రాక్టు పని చేస్తున్న వారి వద్ద ఇంటి పేరు తప్పుగా ఉంది. తప్పుగా ఉన్న పేరు ఫార్మెట్ ను ప్రభుత్వ శాఖ పేరు, వివరాలు మార్చి చెయ్యడం జరుగుతోంది.ఇంత మంది ఉండ గా శిలాపాలకాలు ,ఆహ్వానాలు కాంట్రాక్టు కొట్లు విలువ చేసేది 9 యేళ్లు నుండి ఒక్కరికే ఇవ్వడం వెనుక భారీ మతలబు ఉన్నట్లు గా తెలుస్తోంది.జిల్లా అభివృద్ధి ఆకాంక్ష తో నిధులు తెస్తున్న మంత్రి పువ్వాడ, రూల్ పోజిషన్ కు విలువ ఇచ్చే కలెక్టర్ విపి గౌతం లాంటి వారు ఉన్న జిల్లా లో ఇంతటి అగౌరవం కు అధికారులు పాల్పడటం పట్ల విస్మయం వ్యక్తం అవుతోంది.



సింగరేణి ప్రాంతాల్లో ఎమ్మెల్యే స్థానాలను

## కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వండి

- ఎమ్మెల్సీ కవిత



**టి మీడియా, సెప్టెంబర్ 3,హైదరాబాద్:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సింగరేణి ప్రాంతాల్లో గులాబీ జెండా ఎగరాలని, ఆ ప్రాంతాల్లో ఉన్న అన్ని ఎమ్మెల్యే స్థానాలను గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు.సింగరేణి సంస్థకు చెందిన పాఠశాలల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఆదివారం హైదరాబాదులో ఎమ్మెల్సీ కవితను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ..సింగరేణిని ప్రైవేటీకరించే పరిస్థితి నుంచి సీఎం కేసీఆర్ తప్పించారని తెలిపారు. ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకించి ఆ సంస్థను కాపాడారని పేర్కొన్నారు. ఆర్టీసీ సంస్థను కూడా ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వంలో విలీనం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తేల్చి చెప్పండి. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సమస్యలను రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నారని అన్నారు.తెలంగాణ రాకముందు వారసత్వ ఉద్యోగాల అంశం తీవ్రమైన సమస్యగా ఉండేదని, అప్పట్లో కేవలం 4000 ఉద్యోగాలు మాత్రమే ఇస్తే తెలంగాణ ఏర్పడిన తర్వాత 20 వేల ఉద్యోగాలు కల్పించాలని స్పష్టం చేశారు.కేవలం మానవతా దృక్పథంతో ఆలోచించి సీఎం కేసీఆర్ వారసత్వం ఉద్యోగాలను కల్పించారని పేర్కొన్నారు.అదే రకంగా సింగరేణి సంస్థలోని పాఠశాలల టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలను కూడా ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. తాను కూడా చొరవ తీసుకొని సీఎం కేసీఆర్‌తో చర్చిస్తానని హామీనిచ్చారు. అవసరమైతే సింగరేణి కార్మిక నాయకులతో సీఎంతో సమావేశం ఏర్పాటు చేయించడానికి ప్రయత్నం చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ మిరియాల రాజిరెడ్డి, టీబీజీకేస్ నాయకులు పాల్గొన్నారు.

# తిరుమల కేంద్రంగా విష ప్రచారం

- కందారపు మురళి( వ్యాసకర్త సెల్: 94900 98840 )

**టీ మీడియా, సెప్టెంబర్ 3,తిరుమల :** టిటిడి కేంద్రంగా మతోన్మాద చిచ్చును పదే, పదే రగిలించడానికి బిజెపి తిరుమల వెంకన్నను ఆధారం చేసుకున్నది. టిటిడి నిధులను ప్రజోపయోగానికి వినియోగించకూడదంటూ అడ్డుతగులుతున్నది. టిటిడి నిర్వహిస్తున్న విద్య, వైద్యా సంస్థలు నిధుల లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కాంట్రాక్టు అధ్యాపకులతో కాలం వెళ్లబుచ్చే పరిస్థితికి తెచ్చారు. టిటిడి విద్యాలయాలకు వేల సంఖ్యలో అడ్మిషన్లు వస్తున్నాయి. విద్యారంగాన్ని విస్తరింప చేయాల్సిన టిటిడి పట్టించుకోవడం లేదు. తిరుమల కొండపై చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఎస్.వి హైస్కూలును రేమాండ్స్ వారికి అప్పచెప్పారు. తాజాగా తిరుపతిలోని మరికొన్ని టిటిడి విద్యా సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పాలన్న ప్రయత్నంలో ఉన్నారు. తిరుమల కొండపై బిజెపి ఉద్దేశపూర్వకంగా ఎంతో కాలంగా విషం చిమ్ముతున్నది. అవకాశం వచ్చినప్పుడల్లా అసత్యాలు జోడించి భక్తులను, సాధారణ ప్రజలను రెచ్చగొట్టడానికి పూనుకుంటున్నది. తాజాగా టిటిడి బోర్డును కేంద్రంగా చేసుకుని బిజెపి నేతలు, మతోన్మాద శక్తులు విమర్శలు గుప్పిస్తున్నాయి. టిటిడి బోర్డుకు 52వ ఛైర్మన్‌గా నియమితులైన కరుణాకర్ రెడ్డిని క్రిస్టియన్‌గా, నాస్తికునిగా, అన్యమత ప్రచారకునిగా పలు ప్రకటనలు చేస్తున్నారు. గతంలో వై.వి.సుబ్బారెడ్డి పైనా ఇలాంటి విమర్శలే చేశారు. టిడిపి నియమించిన పుట్టా సుధాకర్, అనితలపైనా ఇలాంటి విమర్శలే చేశారు. పదిహేడేళ్ల కిందట నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి టిటిడి ఛైర్మన్‌గా కరుణాకర్ రెడ్డిని నియమించినప్పుడు బిజెపి వారు ఇదే రకమైన విమర్శలు చేశారు. ఆనాడు సోషల్ మీడియా ప్రభావం తక్కువ. విహెచ్‌పి, ఆర్ఎస్ఎస్‌లు ఓ వెబ్‌సైట్‌ను సృష్టించి తప్పుడు కథనాలను ప్రచారం చేశాయి. తిరుమల నడక దారిలో శిలువకు పూజలు చేస్తున్నారని, తిరుమల కొండపై చర్చి నిర్మాణం జరుగుతున్నదని, ఏడు కొండలను రెండు కొండలుగా మార్చేశారని వంటి కథనాలు వండి వార్చారు. ఈ వెబ్‌సైట్ వివరాలను, వాటి కథనాలను నాటి టిటిడి ఉన్నతాధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి పలు మార్లు అందించినా కనీస చర్యలు చేపట్టడానికి సాహసించలేకపోయారు. ఇంతటితో ఆగకుండా విహెచ్‌పికి మద్దతుగా ఉన్న ఓ టీవీ ఛానల్ వారు తిరుమల బాలాజీనగర్‌లో ఓ ఇంటి గోడపై శిలువ గుర్తు వేస్తూ దొరికిపోయారు. సిబిసిఐడి వారు చేపట్టిన ఆ కేసు తదనంతర కాలంలో ఏమైందో ఏలికలకే ఎరుక. సందర్భం వచ్చినప్పుడల్లా ఏదో ఒక వంక పెట్టుకుని తిరుమల కేంద్రంగా మతోన్మాద విషాన్ని చిమ్మేందుకు బిజెపి తమ సంస్థల ద్వారా ప్రయత్నిస్తూనే ఉంది టిటిడి బోర్డులో సభ్యులుగా కళంకితులకు స్థానం కల్పించారని వారిని తొలగించాలని బిజెపి యాగీ చేస్తున్నది. కేతన్ దేశాయికి రెండవసారి టిటిడి బోర్డులో అవకాశం కల్పించారు. గుజరాత్‌కు చెందిన ఈయనకు మహారాష్ట్ర నుంచి అవకాశం ఇచ్చారు. నరేంద్ర మోడీ, అమిత్ షా లకు సన్నిహితుడుగా చెప్పబడుతున్న ఈయన 'మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా' ఛైర్మన్ హోదాలో ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని 8 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఇంకా 2 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈయనలో ఏ భక్తికి పరవశించి బిజెపి పాలకులు ఈయన సభ్యత్వానికి సిఫార్సు చేశారో చెప్పటం లేదు.అరబిందో ఫార్మా గ్రూపు డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బిజెపి ఒత్తిడికి లొంగిపోయి అప్రూవర్‌గా మారారని, వైసిపి వంత పాడిందని మీడియాలో కథనాలు వచ్చాయి. కళంకిత బోర్డుగా మాట్లాడుతున్న బిజెపి ఓ విషయాన్ని మరుగు పరుస్తున్నది. ప్రకటించబడిన టిటిడి బోర్డులో బిజెపి సిఫార్సులతో సభ్యత్వం పొందిన వారు 10 మందికి దాకా ఉన్నారు. వైసిపికి ఈ విషయమై నోరు ఎందుకు పెగలటం లేదో అర్థం కాదు. పెద్దనోట్ల రద్దు సందర్భంగా నోట్ల కట్టలతో పట్టుబడ్డ శేఖర్ రెడ్డి టిడిపి హయాంలో బోర్డు సభ్యుడిగా ఉండటాన్ని నిరసిస్తూ వైసిపి విమర్శలు చేసింది. వైసిపి అధికారంలోకి వచ్చాక అదే శేఖర్ రెడ్డికి రెడ్ కార్పెట్ పరిచి మరీ బోర్డు సభ్యత్వం ఇచ్చారు. ప్రస్తుతం ఈయన టిటిడి చెన్నై సలహా మండలి ఛైర్మన్‌గా ఉన్నారు. ఒకవైపు బిజెపి, విహెచ్‌పి, ఆర్ఎస్ఎస్‌లు టిటిడిపై దాడి చేస్తుంటాయి. మరో వైపు టిటిడికి మద్దతుగా శ్రీవాణి ట్రస్టులో అక్రమాలు జరగలేదంటూ విహెచ్‌పి, ఆర్ఎస్ఎస్, బిజెపి నేతలు టిటిడి వేదికల నుంచే మీడియా సమావేశాలు నిర్వహిస్తుంటారు. వాస్తవంగా శ్రీవాణి ట్రస్టు నుంచి చేస్తున్న ఖర్చులో సింహ భాగం బిజెపి అనుయాయ సంస్థల ద్వారా నిర్వహించ బడుతున్నది. టిటిడి లోని దాదాపు అన్ని ట్రస్టులను నిర్వీర్యం చేసి శ్రీవాణి ట్రస్టుకు మాత్రమే విరాళాలు తీసుకునేంత వరకు ఇది దారి తీసింది. ఇక టిడిపి విషయానికి వస్తే 2014 తరువాత బిజెపి నేత భానుప్రకాష్ రెడ్డి బోర్డు సభ్యునిగా పని చేశారు. బిజెపి-టిడిపిల మధ్య ప్రత్యేక హోదా విషయమై టగ్ ఆఫ్ వార్ నడుస్తున్న కాలంలో మహారాష్ట్రకు చెందిన బిజెపి మంత్రి భార్యకు టిటిడి బోర్డు సభ్యత్వాన్ని కట్టబెట్టింది.గత బోర్డులలో అధికారంలో ఉన్నది ఎవరైనా బిజెపి అనుయాయులకు టిటిడి బోర్డు సభ్యత్వం వుంది. ప్రస్తుత బోర్డులో కర్ణాటక లోని ఎలహంక బిజెపి ఎంఎల్ఎ ఎస్ఆర్ విశ్వనాథ్‌కు రెండవసారి సభ్యత్వం ఇచ్చారు. ఈయన నియోజక వర్గ పరిధిలోనే బెంగళూరులో జగన్మోహన్ రెడ్డి నివాసం ఉంది.టిటిడి కేంద్రంగా మతోన్మాద చిచ్చును పదే, పదే రగిలించడానికి బిజెపి తిరుమల వెంకన్నను ఆధారం చేసుకున్నది. టిటిడి నిధులను ప్రజోపయోగానికి వినియోగించకూడదంటూ అడ్డు తగులుతున్నది తిరుపతి భూగర్భ డ్రైనేజి పనుల ఖర్చును టిటిడి భరించరాదని విహెచ్‌పి గతంలో కోర్టుకెళ్లింది. రూ.25 కోట్ల ఖర్చుతో పూర్తి కావలసిన పనులు, కేసు పూర్తయి టిటిడికి అనుకూలంగా తీర్పు రావడంతో ఖర్చు భారం రూ.100 కోట్లకు చేరిందితిరుపతి రుయా ఆసుపత్రి, స్విమ్స్ ఆసుపత్రులకు నిధులు కేటాయించడాన్ని, ఆఖరుకు స్విమ్స్ ఆసుపత్రికి ఇతర మతస్థులైన డాక్టర్లు రావడానికి వీల్లేదని బిజెపి దాని అనుయాయ సంస్థలు అడ్డుపడ్డాయి.తిరుపతి నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి గరుడ వారధి పేరుతో ఫ్లైఓవర్ (బ్రిడ్జి) నిర్మాణం చేపడితే ఈ నిర్మాణానికి టిటిడి నిధులు కేటాయించరాదని బిజెపి నేతలు కోర్టుకు వెళ్లారు. తిరుపతి ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించడంతో ఉపసంహ రించుకున్నారుటిటిడి నిర్వహిస్తున్న విద్య, వైద్యా సంస్థలు నిధుల లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కాంట్రాక్టు అధ్యాపకులతో కాలం వెళ్లబుచ్చే పరిస్థితికి తెచ్చారు. టిటిడి విద్యాలయాలకు వేల సంఖ్యలో అడ్మిషన్లు వస్తున్నాయి. విద్యారంగాన్ని విస్తరింప చేయాల్సిన టిటిడి పట్టించుకోవడం లేదు. తిరుమల కొండపై చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఎస్.వి హైస్కూలును రేమాండ్స్ వారికి అప్పచెప్పారు. తాజాగా తిరుపతిలోని మరికొన్ని టిటిడి విద్యా సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పాలన్న ప్రయత్నంలో ఉన్నారు. టిటిడి అనేక ఏళ్లుగా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని విద్య, వైద్య రంగాలకు ఊతం ఇస్తున్న విధానాలకు తిలోదకాలిస్తున్నది. టిటిడి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కారణాలతో మతోన్మాద శక్తులకు బలం చేకూర్చే చర్యలకు పాల్పడుతున్నారు. తాము భస్మాసుర హస్తాన్ని నెత్తిన పెట్టుకుని తిరుగుతున్నామన్న వాస్తవాన్ని విస్మరిస్తున్నారు'



## నిరుద్యోగులను మోసగిస్తోన్న ప్రభుత్వాలు

- ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయాలి
- నిరుద్యోగ భృతి చెల్లించాలి : సిపిఎం



**టీ మీడియా, సెప్టెంబర్ 3కర్నూలు** : నిరుద్యోగులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసగిస్తున్నాయని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్ విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 'నిరుద్యోగ సమస్య-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి' అనే అంశంపై కర్నూలులోని బిర్లా కాంపౌండ్ విజేత స్టడీ సర్కిల్‌లో ఆదివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ.. యువత పట్ల ప్రభుత్వాలకు సరైన విధానాలు లేకపోవడం వల్ల నిరుద్యోగం భారీగా పెరిగిపోయిందన్నారు. చదువుకున్న, చదువు లేని యువత 33 శాతం ఉపాధి లేక నిరాశలో ఉన్నారని తెలిపారు. కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ఒక్క రైల్వేలోనే ఆరు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఆర్మీలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా వాటిని భర్తీ చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. బ్యాంకుల విలీనం వల్ల ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో రిక్రూట్‌మెంట్ పూర్తిగా సన్నగిల్లిందని తెలిపారు. మానవశక్తిని ఉపయోగించుకోకుండా కృత్రిమ మేధస్సుపైనే ఆధారపడి కార్పొరేట్లకు లాభాలు పెంచి పోషించేలా ప్రభుత్వాల వైఖరి ఉందని మండిపడ్డారు. జగన్ అధికారంలోకి రాకముందు రెండు లక్షల 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని, ప్రస్తుతం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 80,000 ఉపాధ్యాయ, గ్రూప్స్, ఎస్ఐ, కానిస్టేబుల్, లైబ్రరీ, పశుసంవర్ధకశాఖ తదితర ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. తక్షణమే ఖాళీలన్నింటినీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భర్తీ చేయాలని, అంతవరకూ నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఇది భిక్ష కాదు హక్కుగా మార్చాలని డిమాండ్ చేశారు. సదస్సుకు సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి.నారాయణ అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు నగేష్, రాఘవేంద్ర హుస్సేన్ బాష, విద్యార్థి సంఘం నాయకులు అబ్దుల్లా, సాయి ఉదరు, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ విదేశీ పర్యటన.

- సతీసమేతంగా లండన్ కు పయనం



**టి మీడియా, సెప్టెంబర్ 3, గన్నవరం:** ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ సతీసమేతంగా విదేశీ పర్యటనకు బయల్దేరారు. సీఎం జగన్ దంపతులు శనివారం రాత్రి వ్యక్తిగత పర్యటన నిమిత్తం ప్రత్యేక విమానంలో లండన్ కు బయల్దేరి వెళ్లారు. అక్కడ చదువుకుంటున్న తమ కుమార్తెలను కలిసేందుకు ప్రతి ఏటా జగన్, భారతి దంపతులు లండన్ వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది.గన్నవరం విమానాశ్రయంలో మంత్రులు తానేటి వనిత, జోగి రమేష్, చీఫ్ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్సీ రఘురాం, సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి, ఉన్నతాధికారులు వారికి వీడ్కోలు పలికారు. పది రోజుల విదేశీ పర్యటన అనంతరం సెప్టెంబర్ 12న తిరిగి తాడేపల్లికి సీఎం జగన్ చేరుకోనున్నారు.ఆయన విదేశీ పర్యటనకు సీబీఐ కోర్టు ఆమోదం తెలుపగా, కేంద్రం నుంచి కూడా అనుమతులు వచ్చాయి. జగన్ లండన్ పర్యటన ముగించుకుని తాడేపల్లికి చేరుకున్న వెంటనే ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతతాయని భావిస్తున్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల తొలి విడత జాబితా వచ్చేస్తుంది..

- ఆ జాబితానే ఫైనల్: రేవంత్ రెడ్డి



**టి మీడియా, సెప్టెంబర్ 3, హైదరాబాద్:** తెలంగాణలో మరో మూడు నెలల్లో ఎన్నికలు జరగాల్సి ఉన్న నేపథ్యంలో అభ్యర్థుల ఎంపిక, ప్రకటనపై కాంగ్రెస్ పార్టీ తుది నిర్ణయాలు తీసుకుంటోంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పలు వివరాలు తెలిపారు.ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ ఎంపిక చేసిన జాబితాను సీల్డ్ కవర్లో తమ స్క్రీనింగ్ కమిటీకి అందజేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ పనిలోనే మూడు రోజుల పాటు స్క్రీనింగ్ కమిటీ హైదరాబాద్‌లోనే ఉంటుందని వివరించారు. ఈ నెల 6న ప్రత్యేకంగా స్క్రీనింగ్ కమిటీ సమావేశమవుతుందని, పీఈసీ ఇచ్చిన నివేదికపై అధ్యయనం చేస్తుందని చెప్పారు.స్క్రీనింగ్ కమిటీ నుంచి జాబితాను సెంట్రల్ ఎలక్షన్ కమిటీకి నివేదిస్తుందని వివరించారు. తొలి విడత అభ్యర్థుల జాబితాను త్వరలో విడుదల చేసేందుకు కసరత్తు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిటీ తుది జాబితా ప్రకటిస్తుందని చెప్పారు. అప్పటివరకు టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న తనకు కూడా సమాచారం ఉండదని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరుగుతుందని చెప్పారు. బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేయబోతున్నామని వివరించారు.

## ఇంధన పన్నులు రాష్ట్రంలోనే అధికం : బిజెపి



**టీ మీడియా, సెప్టెంబర్ 3,అమరావతి బ్యూరో :** పెట్రోలు, డీజిల్ తదితర ఇంధనాలపై ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికంగా పన్నులు వేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి విమర్శించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోలియంపై రెండుసార్లు పన్నులు తగ్గించిందని చెప్పుకొచ్చారు. అయితే రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఊరటనిచ్చేలా చర్యలు చేపట్టలేకపోయిందన్నారు. ప్రజలపై అధిక భారాలు మోపినప్పటికీ రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడీ అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆమె ప్రశ్నించారు. కేంద్రం ఇటీవల గ్యాస్ ధరలను తగ్గించిందని ఆమె పునరుద్ఘాటించారు.

# రక్తమోడిన రహదారులు

- వేర్వేరు ప్రమాదాల్లో తొమ్మిది మంది మృతి



**టీ మీడియా, సెప్టెంబర్ 3,సంతమాగులూరు /కదిరి అర్బన్ :** రాష్ట్రంలో జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో తొమ్మిది మంది మరణించారు. సొంత పనుల నిమిత్తం పట్టణానికి వచ్చి తిరిగి ఆటోలో వెళ్తుండగా కారు ఢ కొనడంతో సత్యసాయి జిల్లా కదిరిలో నలుగురు, తమ బంధువుల వివాహ వేడుకల్లో పాల్గన్ని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో ఆటోను లారీ ఢకొనడంతో ప్రకాశం జిల్లాలో ఐదుగురు మరణించారు.

తమ బంధువుల వివాహ వేడుకల్లో పాల్గోనేందుకు గుంటూరుకు చెందిన ఐదుగురు మహిళలు, ఇద్దరు పురుషులు ప్రకాశం జిల్లా మార్కాపురానికి శనివారం రాత్రి వచ్చారు. వేడుకల అనంతరం తిరిగి ఆటోలో గుంటూరుకు పయనమయ్యారు. సంతమాగులూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో గుంటూరు, కర్నూలు రహదారిపైకి వచ్చే సరికి ఆటోను లారీ ఢకొరెంది. దీంతో గుంటూరు నల్లచెరువు ఒకటవ లైన్‌కు చెందిన అలివేలు మంగతాయారు (19), తమ్మిశెట్టి తులసి (16), గుంటూరుకు చెందిన పాల్యా నారీనాయక్ (19) అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్ర గాయాలపాలైన గుంటూరు హౌసింగ్ బోర్డు ఆదర్శనగర్ మూడవ లైనుకు చెందిన చెలిమెళ్ళ కవిత (19), బుర్రి మాధవి (35)లను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. క్షతగాత్రులను నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రహదారిపై ఏర్పడిన గుంత నేపథ్యంలో పోలీసులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అతివేగంగా వచ్చిన లారీ డ్రైవర్ హెచ్చరిక బోర్డును తప్పించబోయి రాంగ్ రూట్‌లో ఆటో వైపు దూసుకెళ్లాడు. దీంతో ఆటో నుజ్జునుజ్జయ్యింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సత్యసాయి జిల్లా కదిరి మండలం బుక్కపట్నం పరిధిలోని మదిరే బైలుతండా గ్రామానికి చెందిన కొంతమంది సొంతపనుల నిమిత్తం కదిరి వచ్చారు. తిరిగి ఆటోలో వెళ్తున్న క్రమంలో కదిరి మండలం ఎర్రదొడ్డి సమీపాన కారు ఢకొరెంది. ఈ ప్రమాదంలో చిన్నస్వామి నాయక్(45) చలపతి నాయక్ (46) ఆటో డ్రైవర్ భాస్కర్ నాయక్ (40) మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన శ్రీలేఖ (35)ను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించారు. క్షతగాత్రులను కదిరి ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. ఘటనాస్థలాన్ని డిఎస్‌పి శ్రీలత, సిఐలు సూర్యనారాయణ, తమ్మిశెట్టి మధు పరిశీలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

Printed and Pubished by : S.Murali Krishna Chairman, TMEDIA-APGVB Road, Mamillagudem, Khammam, Phone no:8919710365